
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 241 | ది. 2-12-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 241 | Date : 2-12-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## ఢిల్లీ చేరుకున్న ఏపీ మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత

**న్యూఢిల్లీ, డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత ఢిల్లీకి చేరుకున్నారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్, హోంమంత్రిగా వంగలపూడి అనిత సోమవారం హస్తినకు వెళ్లారు. ఢిల్లీ విమానాశ్రయంలో వారికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు, టీడీపీ నేతలు ఘనస్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సానా సతీష్, కేశినేని శివనాథ్, లావు కృష్ణదేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాద్ రావు, పార్థసారథి, అప్పలనాయుడు, బస్తిపాటి నాగరాజు, భరత్, అంబికా లక్ష్మీనారాయణ ఉన్నారు. వీరితో పాటు టీడీపీ సీనియర్ నేతలు కంభంపాటి రామ్మోహన్ రావు, కనకమేడల రవీంద్ర కుమార్ కూడా మంత్రులకు స్వాగతం పలికారు.

### ఓటమిని ఒప్పుకొనే మనసు విపక్షానికి లేదు

## చట్టసభల్లో డ్రామాలొద్దు : ప్రధాని మోదీ

- పార్లమెంట్ సమావేశాలకు ముందు మాట్లాడిన ప్రధాని
- మోదీ- చట్ట సభల్లో సానుకూలంగా చర్చలు జరగాలని పిలుపు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** దేశ ప్రగతి కోసం పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు జరగాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. సభా సమయాల్లో డ్రామాలు వద్దని, చట్టసభల్లో చర్చలు తప్పనిసరని హితవు పలికారు. పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని అన్నారు. సోమవారం శీతకాల సమావేశాలకు ముందు మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి మాత్రమే తమ ప్రధాన కర్తవ్యమని వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలని చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి అని వ్యాఖ్యానించారు. దేశాభివృద్ధి కోసం విపక్షాలు కూడా తమతో కలిసి రావాలని కోరారు. పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ఆరోపించారు. తాము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తనట్లు ప్రధాని చెప్పారు. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు.

## నవంబర్‌లో రూ. 1.70 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) వసూళు నవంబర్‌లో స్థిరమైన వృద్ధిని సాధించాయి. పండుగ సీజన్‌కు ముందు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా పన్ను రేట్లను తగ్గించడం వల్ల ఆదాయం స్వల్పంగా తగ్గింది. దేశవ్యాప్తంగా కొనుగోళు జోరందుకోవడంతో ప్రభుత్వానికి ఇప్పటికీ మెరుగైన జీఎస్టీ ఆదాయం వచ్చినట్టే. ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, సమీక్షించిన నెలలో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ. 1,70,276 కోట్లు వచ్చాయి. ఇది గతేడాది ఇదే నెలతో పోలిస్తే స్వల్పంగా 0.7 శాతం పెరిగాయి. 2024, నవంబర్‌లో రూ. 1.69 లక్షల కోట్ల జీఎస్టీ ఆదాయం నమోదైంది. మొత్తం జీఎస్టీ వసూళ్లలో రీఫండ్లు రూ. 18,196 కోట్లు చెల్లించిన తర్వాత నికర జీఎస్టీ ఆదాయం రూ. 1,52,079 కోట్లుగా ఉంది.మొత్తం వసూళ్లలో ఐజీఎస్టీ రూ. 46,934 కోట్లు, సీజీఎస్టీ రూ. 34,843 కోట్లు, ఎస్‌జీఎస్టీ రూ. 42,522 కోట్లు వచ్చాయి. దిగుమతుల ద్వారా పన్ను వసూళ్లు 10.2 శాతం పెరిగి రూ. 45,976 కోట్లు వచ్చాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# విజన్‌తోనే అభివృది..

- కోకాపేట భూముల ధరలే దీనికి ఉదాహరణ
- పుష్కరాల కన్నా ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి
- కూటమికి ప్రజాసంక్షేమమే పరమావధి
- 18 నెలల్లో పెన్షన్ల కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు
- చింతలపూడి లిఫ్ట్ పూర్తి చేసి రైతులకు నీరిస్తాం
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్టానికి చాలా ప్రమాదకరం
- ఉంగుటూరులో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**ఏలూరు జిల్లా,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల్లో పెన్షన్ల పంపిణీ కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు చేశామని, దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో సంక్షేమం కోసం వ్యయం చేస్తున్న రాష్ట్రం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీతో పేదల జీవితాల్లో వెలుగులు నింపామని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే అవకాశం ప్రజలు తమకు ఇచ్చారని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గోపీనాథపట్నంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి ఇంటికి వెళ్లి పింఛను అందజేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.





**పింఛన్ల పంపిణీలో రికార్డు సృష్టించాం..** ఈ నెల 14వ తేదీకి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు పూర్తి అవుతుంది. ఇప్పటి వరకూ పింఛన్ల కోసం రూ. 50,763 కోట్లు ఖర్చు చేశాం. ఏటా రూ.32,143 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్షా 65 వేల కోట్లు పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాలు తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, అతిపెద్ద రాష్ట్రం యూపీలోనూ ఈ స్థాయిలో అక్కడి ప్రభుత్వాలు వ్యయం చేయటం లేదు. 63 లక్షల పైచిలుకు మందికి రూ.2,739 కోట్లు పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ వంద మందిలో 13 మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతినెలా పింఛన్లు అందుకుంటున్న వారిలో 59 శాతంమంది మహిళలే. అంటే ఇప్పటి వరకు ఇచ్చిన రూ.50 వేల కోట్లలో రూ.30 వేల కోట్లు ఒక్క మహిళలకే ఇచ్చాం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు పింఛన్ అందలేదు. కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందుల లేవు. ఈ నెలలో కొత్తగా 7,533 మందికి రూ.3 కోట్లతో వితంతు పింఛన్లు ఇస్తున్నాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క నెల పింఛను తీసుకోకపోయినా ఎగ్గొట్టేవారు. ప్రభుత్వంలో 2 నెలలుగా పెన్షన్ తీసుకోని 1,39,677 మందికి రూ.114 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,325 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం. 1984లో ఎన్టీఆర్ పింఛన్లకు శ్రీకారం చుట్టారు. దాన్ని క్రమంగా పెంచుతూ ప్రస్తుతం రూ.4000 ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా బాధ్యతగా ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచనుగా పింఛను అందిస్తుంటే...గత ప్రభుత్వంలో ఐదేళ్లు ముక్కుతూ,మూలుగుతూ రూ.250 మాత్రమే పెంచారు. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**అర్హులందరికీ సంక్షేమం వర్తింపు..** ఓ వైపు సంక్షేమం అమలు చేస్తూనే మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే వారందరికీ తల్లికి వందనం కింద రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. జనాభా సమతౌల్యం కోసం ఆలోచన చేయాలి. అప్పుడే దేశం, రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తాయి. కానీ కాలక్రమంలో జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.85 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించాం. ఇందుకోసం రూ. 2,104 కోట్లు ఖర్చు చేశాం. స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సులో నేటి వరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారు. గత ఐదేళ్లలో స్కూళ్లలో కనీసం సరిపడా టీచర్లు కూడా లేరు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

**అన్నదాత అభివృద్ధికి పంచ సూత్రాలు..** వ్యవసాయం చేసే రైతు నష్టపోకుండా ఉండేందుకు పంచ సూత్రాలు అమలు చేస్తున్నాం. వాటర్ సెక్యూరిటీ, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు ద్వారా సాగును లాభసాటి చేసేందుకు ప్రణాళిక అమలు చేస్తున్నాం. డిసెంబర్ 3వ తేదీన రైతన్నా మీకోసం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. సమాజంలో ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. వాటికి తగ్గనట్లు మనం కూడా సాగు విధానం మార్చుకోవాలి. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలి. ఆరోగ్య సమస్యల భయంతో ప్రపంచవ్యాప్తంగా అన్నం తినే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. సమీకృత వ్యవసాయ విధానాలను అవలంబించాలి. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుంది.

## నాణ్యతా ప్రమాణాలు పాటించండి..

- నిర్దేశిత సమయంలో పనులు పూర్తికావాలి..
- ఆచారసంప్రదాయాలను పాటించాలి..
- మేడారం అభివృద్ధి పనులపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** మేడారం అభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అధికారులు, ఇంజినీర్లు క్షేత్ర స్థాయిలో ఉండి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని.. ఏ మాత్రం పొరపాట్లు దొర్లినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. మేడారం అభివృద్ధి పనులపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. రాతి పనులతో పాటు రహదారులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, గద్దెల చుట్టూ భక్తుల రాకపోకలకు సంబంధించిన మార్గాలు, భక్తులు వేచి చూసే ప్రదేశాలు ఇలా ప్రతి ఒక్క అంశంపైనా ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు చేశారు. పనులు సాగుతున్న తీరుపై ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి పలు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, స్థపతి శివనాగిరెడ్డి సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. అభివృద్ధి పనుల్లో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలకు పెద్ద పీట వేయాలని సీఎం తెలిపారు. నిర్దేశిత సమయంలోనే అభివృద్ధి పనులు పూర్తి కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆర్ అండ్ బీ ఈఎన్సీ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను సహాయక కార్యక్రమాలలో అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి

- దిత్వా తుఫాన్ పరిస్థితి, సహాయక చర్యలపై అధికారులతో సమీక్షించిన రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు/ ఏలూరు,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** దిత్వా తుఫాను సహాయక కార్యక్రమాలలో ప్రభుత్వ ప్రతిష్ట ఇనుమడింపచేసేలా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అధికారులను ఆదేశించారు. దిత్వా తుఫాన్ పరిస్థితి, సహాయక చర్యలపై అధికారులతో వర్చువల్లో మంత్రి పార్థసారధి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ దిత్వా తుఫాను తీరం దాటే సమయంలో వేగంతో పెను గాలులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జిల్లాలో భారీ వర్షాల కారణంగా ముంపు ప్రమాదం ఉన్న ప్రతీ ప్రాంతంలోని ప్రజలను వెంటనే తుఫాన్ పునరావాస కేంద్రాలకు తరలించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను తుఫాన్ పునరావాస కేంద్రాలకు తరలించాలని, వారికి నాణ్యమైన భోజనం, వసతి అందించేలా చర్యలు తీసుకోవాని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తుఫాన్ ప్రభావం అధికంగా ఉండే గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, మరిముఖ్యంగా పంట చేతికొచ్చిన వేల ధాన్యం కల్లాలలో ఉండి తడిసి పోయే ప్రమాదం ఉందని వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులను అప్రమత్తం చేయాలని అధికారులకు మంత్రివర్యులు అదేదించారు. ఎక్కడా ఎటువంటి ఆస్థి, ప్రాణ నష్టాలు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ ప్రమాదం అనంతరం ప్రజలకు అందించే సహాయక చర్యలలో ఎటువంటి లోపాలు లేకుండా ప్రభుత్వ ప్రతిష్టను పెంచే విధంగా అధికారులు పనిచేయాలని, సహాయక కార్యక్రమాలలో నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టం అంచనాలను అధికారులు తుఫాన్ అనంతరం రూపొందించాలన్నారు. తుఫాన్ అనంతరం వర్షాల్లో పంటను పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు రైతులకు తెలియజేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులను మంత్రి ఆదేశించారు. వరద నీరు వాగులు, డ్రైన్లలో నిలిచిపోకుండా డ్రైన్లలో చెత్తను వెంటనే తొలగించాలన్నారు. తుఫాన్ సమయంలో పెను గాలులు వీచే అవకాశం ఉన్నందున ఆ గాలులకు కూలిన చెట్లను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, తెగిన విద్యుత్ వైర్లు కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కూలిన విద్యుత్ స్తంభాల స్థానే కొత్త స్తంబాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## రెండు నెలల్లో ఏఐ యూనివర్సిటీ ప్రారంభం: ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**హైదరాబాద్, డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** ప్రపంచంలోని అత్యుత్తమ యూనివర్సిటీల సాంకేతిక సహకారంతో మరో రెండు నెలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నట్లు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సాఫ్ట్ వేర్ రంగంలో పనిచేస్తున్న ఇంజనీర్లు, చదువులు పూర్తి చేస్తున్న విద్యార్థులకు దీని ద్వారా నూతన నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తామని తెలిపారు. సోమవారం ఆయన కోవాసెంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగించారు. ప్రస్తుతం 500 మంది ఇంజనీర్లు పనిచేస్తున్న కోవాసెంట్ మరో రెండేళ్లలో 3000 మంది ప్రతిభావంతులను ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని శ్రీధర్ బాబు చెప్పారు. ఏఐ సాంకేతిక దూకుడుతో కోడింగ్ లో ఉన్నవారు ఇతర ప్లాట్ ఫారాల్లో పనిచేస్తున్న వారు నైపుణ్యాలను పెంచుకోక తప్పని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. వారందరికి ఏఐ యూనివర్సిటీ ద్వారా రీస్కిల్, అప్ స్కిల్స్ అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కోవాసెంట్ ఛైర్మన్ సి.వి. సుబ్రమణ్యంను ప్రత్యేకంగా ప్రశంసించారు. 18 మంది ఉద్యోగులతో దశాబ్దాల క్రితం సిగ్నిటీ పేరుతో సాఫ్ట్ వేర్ కంపెనీని ప్రారంభించిన ఆయన ఇవ్వాళ వేల మంది సిబ్బందితో ప్రపంచస్థాయి సంస్థగా కోవాసెంట్ ను తీర్చిదిద్దారని శ్రీధర్ బాబు చెప్పారు. టెక్నాలజీ అంటే సిలికాన్ వ్యాలీ, ప్రపంచ ప్రొడక్షన్ సెంటర్ గా చైనాలోని షెంజెన్, క్రమశిక్షణ, సుపరిపాలన కలిగిన దేశంగా సింగపూర్ ల గురించి చెబ్తారని, ఈ మూడు లక్షణాలు కలగలిసిన నగరంగా హైదరాబాద్ రూపొందుతోందని తెలిపారు. ఇక్కడ ఉన్న అనుకూల పర్యావరణం దేశంలో మరెక్కడా లేదని పేర్కొన్నారు. 'అత్యధిక సంఖ్యలో గ్లోబల్ సామర్థ్య కేంద్రాలున్న నగరంగా అగ్రస్థానంలో నిల్చింది. ప్రపంచంలోని దిగ్గజ బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలు జిసిసిల ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నాయి. ఇది అత్యంత గర్వించదగ్గ అంశం. లైఫ్ సెన్సెస్ రంగంలో గణనీయ ప్రగతిని సాధించాం. దేశంలో తయారయ్యే వ్యాక్సిన్లలో మూడో వంతు ఇక్కడే తయారవుతున్నాయి. హెల్త్ కేర్ ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటవుతున్నాయి. ఇటువంటి ఎకోసిస్టం మరెక్కడా కనిపించదు'. తమ ప్రభుత్వ దృఢ సంకల్పం వల్ల ఇవన్నీ సాధ్యమయ్యాయని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. సమావేశంలో కోవాసెంట్ ఛైర్మన్ సుబ్రమణ్యం, ఐటీ, ఇండస్ట్రీస్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, యుకె డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ వయన్ ఓవేన్ లు పాల్గొన్నారు.

### దేశంలో రూ. 4వేలు పింఛన్లు ఇస్తున్న

# ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

- ఎలాంటి ఆధారం లేని నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు గొప్పవరం.
- జిల్లాలో 2,60,036 మందికి రూ 113.72 కోట్లు పంపిణీ.
- వృద్ధులు తలెత్తుకొని జీవించేలా చేసిన కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...

**నూజివీడు, డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం మర్రిబ ఒదం గ్రామంలో ఉదయం 7గంటలకే అవ్వ తాతలు, దివ్యాంగులు, వితంతువులు, తదితర ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఇంటింటికి స్వయంగా వెళ్ళి నిరాధారణకు గురైన నిరుపేదల మంచి చెడు యోగక్షేమాలను, ఆరోగ్య వివరాలను, గ్రామ, కుటుంబ సమస్యలను అడిగి తెలుసుకుని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లబ్ధిదారులకు నగదును స్వయంగా అందజేశారు. ముందుగా గ్రామ ప్రజలు, మహిళలు,మంత్రికి ఘనస్వాగతం పలికారు. ప్రజలు అడిగిన కొన్ని సమస్యలను వెనువెంటనే పరిష్కరించారు. కొందరు ఇల్లు కావాలని అడగగా వెంటనే ధరఖాస్తులు పెట్టుకోండి వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నూజివీడు మండలంలో పింఛన్లు మరియు ఇళ్ల స్థలాల అవసరం ఉన్న లబ్ధిదారులను గుర్తించి మంజూరుకు అధికార్లు చర్యలు చేపట్టాలని, మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఒకే రోజున ఒకే సారి పెద్ద ఎత్తున రూ.4వేలు పింఛన్లను సొమ్ముపెంచి ప్రతినెల ఇంటింటికి వెళ్ళి నిరుపేద కుటుంబాలను కలుసుకుని వారి యోగక్షేమాలు, కుటుంబ ఆరోగ్య ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని పింఛన్లు సొమ్ము అందజేస్తున్నామని అన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ 3 వేలు నుంచి రూ. 4 వేలుకు, దివ్యాంగులకు రూ 3 వేలు నుంచి రూ 6 వేలుకు, బెడ్ రెస్టులో ఉన్న వారికి రూ 10 వేలు, రూ 15 వేలు చొప్పున పెంచి అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఏ ఆదరణ లేక నిరాధారణకు గురైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పట్ల కూటమి ప్రభుత్వానికి మానవత్వం ఉందన్నారు. గత ప్రభుత్వం హంగుఆర్భాటాలు, రంగులు మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులపై పెట్టలేదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదలు ఇంటికి స్వయంగా వెళ్ళి



పింఛన్లు సొమ్మును అందిస్తున్నారని గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాలు ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమ దిశగా రాష్ట్రానికి మంచి ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం బటన్ నొక్కి డబ్బులు పంచడమే గొప్ప పని అని ప్రసారం చేసిందని, కానీ కూటమి ప్రభుత్వం సంక్షేమం తో పాటు అభివృద్ధి రెండు కళ్ళుగా అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. రాష్ట్రంలో బహుళ జాతి సంస్థలను స్థాపించి యువతకు ఉద్యోగ కల్పన మరియు రాష్ట్ర అభివృద్ధికి బాట వేసిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే బహుళ జాతి సంస్థలు సుమారు.లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టి అనేక సంస్థలు స్థాపించాయని తద్వారా రూ. 6లక్షల ఉద్యోగ కల్పన జరిగిందన్నారు. సుమారు.16 వేల ప్రభుత్వ ఉపాధ్యాయుల నియామకాలు జరిగాయని తెలిపారు.ప్రతీ ఏడాది డి.ఎస్, కి. ప్రకటన చేసి తద్వారా వేల ఉపాధ్యాయ ఉద్యోగ నియామకం జరుగుతుందన్నారు.రానున్న 5 సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగ కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యంపిడివో వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయ, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాసు, గ్రామ నాయకులు రాము, కూటమి నాయకులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమసేవలకు పురస్కారం..







**కాకినాడ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** విధివంచితులైన హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు అందించిన ఉత్తమసేవలకు గాను రంగరాయ వైద్య కళాశాల మైక్రో బయాలజీ విభాగాధిపతి డా.పీవీ. ప్రసన్నకుమార్, ఐసీటీసీ కౌన్సిలర్ పి.వినోద్ బాబు లకు ఉత్తమ పురస్కారం లభించింది.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశమందిరంలో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జె. నాగేశ్వర నాయక్ జిల్లా ఎయిడ్స్,టీబీ నియంత్రణ అధికారి డా.ఎస్.చలమయ్య చేతుల మీదుగా డా.ప్రసన్నకుమార్, పివి. వినోద్ బాబు పురస్కారం అందుకున్నారు. వ్యాధి నిర్ధారణ, కౌన్సిలింగ్,ఎఆర్టీ మందుల పంపిణీ తదితర అంశాలపై అవగాహన కల్పించి రోగులకు మెరుగైన సేవలు అందించినందుకు పురస్కారం లభించింది. ఈసందర్భంగా పలువురు వైద్య ప్రముఖులు, హితులు డా.ప్రసన్నకుమార్, వినోద్ బాబులను అభినందించారు

## 3,45,21,000 సొమ్ము ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**విస్సన్నపేట,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఉదయం ఏడు గంటల సమయం నుండి 8105 మంది లబ్ధిదారులకు మూడు కోట్ల నలభై ఐదు లక్షల ఇరవై ఒక్క వెయ్యి రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు . ఏపీ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్తు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు కూటమి సభ్యులు పాల్గొన్నారు. పద్మశాలి వీధి నందు తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు సాంబారు నాగలక్ష్మి, ఆర్యవైశ్య బజార్ నందు సహకార సంఘ అధ్యక్షుడు కంభంపాటి బద్రీనాథ్ తెల్లదేవరపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి రాజా దంపతులు పింఛన్ల పంపిణీ చేశారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించిన కె.వి.ఆర్ విద్యాసంస్థ



**విస్సన్నపేట,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కె.వి.ఆర్ ఒకేషనల్ అండ్ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత కే వెంకటేశ్వరరావు( కె.వి.ఆర్ )మాట్లాడుతూ 1988 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ను మనం జరుపుకుంటున్నామని ఆయన తెలియజేశారు. హెచ్ఐవి సంక్రమణ వ్యాప్తి వలన కలిగే ఎయిడ్స్ మహమ్మారి గురించి అవగాహన పెంచడానికి మరియు ఈ వ్యాధితో మరణించిన వారిని విచారించడానికి అంకితం చేయబడిన అంతర్జాతీయ దినోత్సవం అక్వైర్డ్ ఇమ్యునోడెఫిషియన్సీ సిండ్రోమ్ హెచ్ఐవి వైరస్ రోగి యొక్క రోగనిరోధక వ్యవస్థ పై దాడి చేస్తుంది మరియు ఇతర వ్యాధులు దాని నిరోధకతను తగ్గిస్తుందని ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ మరియు ఆరోగ్య అధికారులు ప్రభుత్వ సంస్థలు మరియు వ్యక్తులు ఈ దినోత్సవాన్ని పాటించడం జరుగుతుందని తరచూ ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణపై అవగాహన కల్పించడం మన అందరి కర్తవ్యం అని కెవిఆర్ అన్నారు. ఎర్ర రిబ్బన్ అనేది హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులు మరియు ఎయిడ్స్ తో జీవిస్తున్న వారితో సంఘీభావానికి ప్రపంచ వ్యాప్త చిహ్నం అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## డివైడర్ పై వాహనాలు తొలగించండి పోలీసులకు యార్లగడ్డ ఆదేశం



**విజయవాడ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** విజయవాడ రామవరప్పాడు రింగ్ సమీపంలోని డివైడర్ పై ఉంచిన వాహనాలను తొలగించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పోలీసులను ఆదేశించారు. రామవరప్పాడు రింగ్ సమీపంలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీస్ లు సరైన ధ్రువీకరణ పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు, ఆటోలను సీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో సీజ్ చేసిన వాహనాలను రామవరప్పాడు రింగ్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో రహదారి డివైడర్ విశాలవంతంగా ఉండటంతో అక్కడే ఉంచుతున్నారు. సీజ్ చేసిన వాహనాలను నెలల తరబడి అక్కడే వదలివేయటంతో అవి దుమ్ము కొట్టుకుపోయి, తుప్పు పట్టి శిథిలావస్థకు చేరుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఇదే దారిలో వెళుతున్న యార్లగడ్డ డివైడర్ పైన ఉన్న వాహనాలను గమనించి వాటిని అక్కడి నుంచి తొలగించాలని పడమట పోలీసులను ఫోన్లో ఆదేశించారు. వివిఐపిలు, వీఐపీలు సంచరించే మార్గాన్ని అందంగా ఉంచేందుకు మొక్కలు నాటి సుందరీకరణ పనులు చేపడుతుండగా పోలీసులు ఈ విధంగా డివైడర్ పై వాహనాలు ఉంచి డంపింగ్ యార్డ్ లా మార్చడాన్ని ఆయన తప్పు పట్టారు. తక్షణమే ఈ వాహనాలు అన్నింటిని ఇతర ప్రాంతాలకు తరలించాలని ఉన్నతాధికారులను కోరారు.

# ఆ గట్టు అయితే మున్సిపాలిటీ కాకుంటే ఈ గట్టు గ్రామపంచాయతీ 50 - 50 ఛాన్స్

**విస్సన్నపేట,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రం విస్సన్నపేట అభివృద్ధి చెందుతున్న గ్రామ పంచాయతీ స్థాయి నుండి నగరపాలకంగా మార్పు చెందే అవకాశం ఉన్నదని సుదీర్ఘకాలంగా వినిపిస్తుంది. గ్రామపంచాయతీ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఆరు నెలల ముందు నుండి మున్సిపాలిటీ అవుతుందని ప్రచారం తెరపైకి రావటం సర్వత్ర తెలిసిందే. 15 వేలకు పైగా ఓట్లు ఉన్న విస్సన్నపేట పెరిగే ఓటర్లతో కలుపుకొని మున్సిపాలిటీ గా మారితే ఓసి రిజర్వేషన్ అయ్యే ఛాన్స్ ఉంటుందని ఒక పాన్ బ్రోకర్ వ్యాపారి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ స్థాయిలో ఎన్నికలు జరిగితే గతంలో ఓసి జనరల్, ఓసి మహిళ, ఎస్టీ మహిళ, బీసీ జనరల్, ఎస్సీ జనరల్ వంటి రిజర్వేషన్లు పూర్తయినందున రాబోయే కాలంలో బీసీ మహిళ రిజర్వేషన్ వస్తుందని బీసీ సోదరులు ఇటు కూటమి అటు నాన్ కూటమి రాజకీయ పార్టీల నుండి ఆశావహులు సాప కింద నీరులా పావులు కదుపుతున్నారు. అదే సమయంలో ఎస్సీ మహిళ కూడా అవకాశం ఉంటుందని మరికొందరు ప్రయత్నాలు జరుగుతున్నారు. మున్సిపాలిటీ గా మారుతోందని ఓసి సామాజిక వర్గానికి చెందిన నాయకులు కొందరు ఎదురు చూస్తున్న అదే సమయంలో బీసీ మహిళ రిజర్వేషన్ వెలువడితే గెలుపు తమదేనని యువ నాయకులు పోల్ మేనేజ్మెంట్ లో అపార అనుభవం కలిగి వైరి వర్గాల ఎత్తులకు పైఎత్తులు వేయగలిగిన రాజకీయ చాణిక్యుల సలహా సంప్రదింపులతో గ్రామపంచాయతీ అభ్యర్థిగా తమ సతీమణి పేరుతో రాజకీయ పార్టీల మద్దతు తో అభ్యర్థి సంబంధిత మ్యాన్డేట్లు సాధించేందుకు రాష్ట్రస్థాయిలో సిఫారసుల కొరకు పావులు కదుపుతున్నట్టు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా ముత్తం శెట్టి వంశీ, అనుమోలు శివ బాజీ, లలితా రామకృష్ణ, మురుగుల ప్రసాద్, మద్రి బోయిన వెంకటేశ్వరరావు అలియాస్ చిన్నోడు తదితర కుటుంబాల నుండి టిడిపి పార్టీ ఆధ్వర్యంలో హై కమాండ్ ఆశీస్సుల కొరకు ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నట్లు పలుచోట్ల వినిపిస్తుంది. అదే సమయంలో నాన్ కూటమి గ్రామపంచాయతీ అభ్యర్థినిగా ఎన్ఆర్ఐ కుటుంబాలు పోటీకి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది. గత విజయాల పరంపరను కూటమి పార్టీలు గ్రామపంచాయతీ,మండల ప్రజా పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ,కార్పొరేషన్ తదితర ఎన్నికలలో తమ సత్తా చాటే అందుకు అందుకు అధినేత ఆదేశాలు సిద్ధంగా ఉండాలని అధినేత ఆదేశాలు వస్తూ ఉండటంతో వైసీపీ పార్టీ అత్యధిక సీట్లను గెలిచి అదే బాటలో 2029 ఎన్నికల వరకు అలుపెరగని పోరాటం చేయాలని పథక రచన చేస్తున్నట్టు తెలుస్తోంది.



## మా కూటమి ప్రభుత్వ జొన్నల పంపిణీ షుగర్ ఉన్న వారికి వరం

### -మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి

**విస్సన్నపేట,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో షాప్ నెంబర్ నాలుగు పెండెం మల్లికార్జునరావు రేషన్ షాపులో జొన్నల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బియ్యంతో పాటు జొన్నలు పంపిణీ చేయడం షుగర్ రోగులకు మరపురాని మరువలేని మధురమైన మహోన్నత వరం అని ఆమె చెప్పారు. జొన్నలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని రొట్టెలు అంబలి జావా సంకటి వంటి రకరకాల ఆహార పదార్థాలుగా వాడటం జరుగుతుందని వీటిలో ఫైబర్ ఇనుము జింకు వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయని బరువు నియంత్రణ రోగ నిరోధక శక్తి మధుమేహం నియంత్రణ గుండె ఆరోగ్యం ఎముకల ఆరోగ్యం జీర్ణక్రియ మెరుగుపడుతుందని మెదడు అభివృద్ధి చెందుతుందని గుండె జబ్బులు స్ట్రోక్ రాకుండా ఉంటుందని బాలింతలకు కూడా మంచి బలవర్ధకమైన ఆహారం అని కడుపునొప్పి వాంతులు గ్యాస్ ప్రాబ్లమ్స్ నుండి జొన్నల ఆహారం కాపాడతాయని రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని చెడు కొలెస్ట్రాల్ ని తగ్గిస్తాయని పెరిగే వయసు కనపడదని గ్యాస్ బ్లోటింగు డయేరియా వంటి సమస్యలు దూరం అవుతాయని ఫాస్ఫరస్ మాంగనీస్ కాపర్ క్యాల్షియం జింక్ పొటాషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయని ఆమె చెప్పారు. మన ప్రభుత్వం ఇచ్చిన సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్క కార్డుదారుడు వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేస్తున్న అని చెప్పారు.



## రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు కమిషనర్ హెచ్చరిక



**కాకినాడ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** నగరంలో కాలువల్లో, రోడ్లపై చెత్త వేస్తే ఇకపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్వివి సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం ఉదయం జగన్నాధపురం ప్రాంతంలోని 25వ డివిజన్ పరదేశమ్మపేట, నాగరాజుపేటలలో శానిటేషన్ నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి టీ స్టాల్ వద్ద టీ గ్లాసులు రోడ్డుపైన పడేయడం గమనించిన కమిషనర్ సత్యనారాయణ టీ షాప్ యజమానిని పిలిపించి తక్షణమే గ్లాసులు తొలగించాలని ఆదేశించారు. ఇకముందు కూడా చెత్తను రోడ్డుపై పడేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డివిజన్లో ప్రజలను పలకరించిన ఇంచార్జ్ కమిషనర్, పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ చెత్త సేకరణకు వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పౌరులు పురమిత్ర యాప్ను వినియోగించి తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. నగర ప్రజలకు క్లీన్ సిటీపై అవగాహన కల్పించి వారిని స్వచ్ఛ నగరంలో తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం చేస్తామని కమిషనర్ సత్యనారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ దళే పృథ్వి చరణ్, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ అప్పారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు

### -స్వయంగా పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం భీమవరం పట్టణం గునుపూడి 11వ వార్డులోని అరుంధతిపేట ప్రాంతంలో వృద్ధాప్య, దివ్యాంగ, వితంతు పింఛన్లను జిల్లా కలెక్టర్ చదలవాడ స్వయంగా అందజేశారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రతి నెల ఇంటికి వచ్చి పెన్షన్ అందిస్తున్నారా, సకాలంలో అందుతుందా, ఎంత ఇస్తున్నారు, ఆరోగ్యం ఎలా ఉంది అంటూ ఆరా తీశారు. పెన్షన్ల మొత్తంలో కొంత పొదుపు చేసుకోవాలని సూచించారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పథకం కింద జిల్లాలో సోమవారం 2,26,995 మందికి ఉదయం 6.00 గంటల నుండి సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పింఛన్ల కింద జిల్లాకు రూ.97.29 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు . పేద వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మన ముఖ్యమంత్రి ఆలోచన మేరకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఎం మురళీకృష్ణ, మున్సిపల్ సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, తహసిల్దార్ రావి రాంబాబు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి ఈఓ సింఘాల్ తో లేపాక్షి చైర్మన్ హరిప్రసాద్ భేటీ



**తిరుపతి, డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ ఆదివారం టిరుమల తిరుపతి దేవస్థానాల (టిటిడి) కార్యనిర్వాహణాధికారి అనిల్కుమార్ సింఘాల్ తో భేటీ అయ్యారు. టిటిడి పరిపాలనా భవనంలో కలిసిన హరి ప్రసాద్ విభిన్న అంశాలకు సంబంధించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ లేపాక్షి హస్తకళల విస్తరణ, తిరుపతి-తిరుమల ప్రాంతాల్లో లేపాక్షి షోరూముల ఆధునికీకరణ, అలాగే స్థానిక కళాకారులకు మరిన్ని ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై చర్చించారు. లేపాక్షి విస్తరణ వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది హస్తకళాకారులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. తిరుమలను ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు సందర్శిస్తున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ హస్తకళలను వారికి చేరవేయడానికి లేపాక్షి గొప్ప వేదికగా మారగలదని చెప్పారు. అందువల్ల తిరుమల, తిరుపతి ప్రాంతంలో షోరూముల విస్తరణ అత్యవసరమని అందుకు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో హస్తకళల అభివృద్ధి, కొత్త ఉత్పత్తుల పరిచయం, విక్రయ వేదికల విస్తరణ, టీటీడీ, లేపాక్షి సంస్థల మధ్య పరస్పర సహకారం వంటి అంశాలపై సానుకూల చర్చలు జరిగాయి. ప్రతిపాదిత అంశాలపై సింఘాల్ సానుకూలత వ్యక్తం చేస్తూ అన్ని విషయాలను బోర్డు దృష్టికి తీసుకు వెళతామని తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పిన అధికారులు



**విస్సన్నపేట,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పాత ఇనుము షాపు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఇతరులను ఇబ్బంది పెట్టవద్దని చెప్పారు. ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ట్రైనీ ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి గ్రామపంచాయతీ ఈవో హరికృష్ణ కుమార్, ఆర్ఐ సుజాత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు పెనుగంచిప్రోలు మండలం లోని కొల్లి కుళ్ళ గ్రామం లో సోమవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా అందజేశారు. గ్రామంలోని అర్హులందరికీ పెన్షన్లు చేరేలా ప్రభుత్వం చేస్తున్న సేవలను ఎమ్మెల్యే ఈ సందర్భంగా వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, ప్రజల ఇళ్ల దాకా తీసుకెళుతోందని అన్నారు. సామాన్యుడి జీవిత ప్రమాణాలు మెరుగుపడేందుకు ప్రభుత్వం ప్రతి రంగంలో అభివృద్ధి-సంక్షేమాలను సమన్వయంతో అమలు చేస్తోందన్నారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్య- వైద్య రంగాల్లో నాణ్యత పెంపు, రైతులకు సమయానుకూలంగా మద్దతు ధరలు మరియు సబ్సిడీల చెల్లింపు వంటి చర్యలతో ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతోందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కోసం తీసుకున్న ప్రతి నిర్ణయం వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికేనని అన్నారు.అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అడ్డంకులు లేకుండా చేరేలా మేము నిరంతరం కృషి చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, వెల్ది శ్రీనివాస రావు,రెక్కల ప్రభాకర్, కుంటముక్కలు.ఉమామహేశ్వరావు, గాలం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి నివారణకు కృషి చేయాలి..

**కాకినాడ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధీ నివారణకు కృషి చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ మనీషా అన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని పీఆర్ కళాశాల నుండి బాలాజీ చెరువు సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె.నరసింహ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రసంగిస్తూ ఎయిడ్స్ వ్యాధిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉండ డం ద్వారా ఎయిడ్స్ కు అడ్డుకట్ట వేయొచ్చని చెప్పారు. రక్త మార్పిడి సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. రక్త పరీక్షలు చేసినప్పుడు వైద్య సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎయి డ్స్పై పలు అవగాహన కార్యక్రమాలను జిల్లా వైద్యారోగ్య శాఖ నిర్వహి స్తున్నట్లు వివరించారు. హెచ్ఐవి పాజిటివ్గా గుర్తించిన వారు తప్పనిసరిగా చికిత్స తీసుకుంటూ షుగరు బిపి మాదిరిగా జీవితాంతం మందులు తీసుకోవాలన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకుండా ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కోరారు. హెచ్ ఐవి పాజిటివ్ ఉన్నంత మాత్రాన ఎయిడ్స్ ఉన్నట్లు కాదన్నారు. మూడు స్థా యిలు దాటిన తర్వాత ఎయిడ్స్ మారుతుందన్నారు. హెచ్ఐవి రాకుండా ఉండేందుకు




ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులు చికిత్స తీసుకుంటూ మందులు తీసుకోవాల న్నారు. ఎయిడ్స్పై అందరికీ అవగాహన అవసరమన్నారు. హెచ్ఐవి సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వాడడమే కాకుండా పోషకాహారం తీసుకోవాలన్నారు. డి ఎం అండ్ హెచ్ నాయక్ ప్రసంగిస్తూ ప్రపంచం దృష్టి ప్రాణాంతక హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై పడిందన్నారు హూమన్ ఇమ్యూనో డెఫిసియెన్సీ వైరస్ సోకడం వల్ల వచ్చే అక్వైర్డ్ ఇమ్యూనో డెఫిసియన్సీ సింద్రోమ్ ఏయిడ్స్ అనే ప్రమాదకర, ప్రాణాంత క వ్యాధి వస్తుంద న్నారు, 2030 నాటికి హెచ్ఐవి- ఎయిడ్స్ వ్యాధిని అంతం చేయడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఎన్జీవో సంస్థలు కలిసి కృషి చేస్తున్నాయన్నారు ఇలాంటి ప్రమాదకర హెచ్ఐవి- ఏయిడ్స్ వ్యాధి వల్ల ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించడానికి ప్రతి పేట డిసెంబర్ 1 వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినం నిర్వహించుకోవడం అనవాయితీగా మారిందన్నారు ప్రపంచ ఎయిడ్స్ దిసం ఇతివృత్తంతో అందరికీ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన ఉండాలి అందరూ సురక్షితంగా ఉం డాలనే అవాంతరాలను అధిగమిస్తూ పరివర్తన దిశగా ప్రజా స్పందన కార్యావరణ అమలు అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వ హిస్తున్నార న్నారు. ఓఎన్జిసి వారి సహకారంతో సమ కూర్చిన పోషకాహారం కిట్లను హెచ్ఐవి పాజిటివ్ బాధితులకు పంపిణీ చేశారు అలాగే వ్యాధి నియంత్ర ణ చర్యల్లో ఉత్తమ సేవలందిం చిన ఉద్యోగులకు ఎన్జీవో ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు జ్ఞాపికలు, వారు పంపిణీ చేశారు. హెచ్ఐవి పిల్లలు, వ్యాధిగ్ర స్తులకు మనోధైర్యం కల్పించాలని సంకల్పంతో కలిసి వ్యాధిగ్ర స్తులతో భోజనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షుడు వైడి రామారావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణాధికారి డా.ఎస్ చలమయ్య, పలువురు వైద్య నిపుణులు, ఓఎన్జిసి ప్రతినిధులు,ఎన్జీవోల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప 18వ మహా పడిపూజ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 132 - జీడిమెట్ల డివిజన్ సుచిత్ర చౌరస్తాలోని టిఎన్ఆర్ నార్త్ సిటీ మాల్ ప్రక్కన ఈనెల 6వ తేదీన తత్వమసి సేవా సమాజం, కుత్బుల్లాపూర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 18 పడుల మహా పడిపూజ కార్యక్రమ పనులను సోమవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేట్ బషీరాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, తత్వమసి సేవా సమాజం సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన టిఎన్ఆర్ నార్త్ సిటీ మల్టీప్లెక్స్ ప్రక్కనగల స్థలంలో నిర్వహించనున్న 18 పడులతో మహా పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రానున్న నందున భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కార్యక్రమ నిర్వాహకులకు సూచించారు. అలాగే పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు రానున్నందున ట్రాఫిక్ సమస్య కలగకుండా సిబ్బందిని నియమించి ట్రాఫిక్ రద్దీ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సంఘం సభ్యులు చంద్రం స్వామి, మురళీకృష్ణ స్వామి, జైహింద్ గౌడ్, నాగరాజు స్వామి, కృష్ణారెడ్డి స్వామి, శ్రీధర్ స్వామి, శివకుమార్ స్వామి, కుంట సిద్ధిరాములు గురుస్వామి, కృపాకర్ రాజు స్వామి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, కుంట వేణు, బాల మల్లేష్, విజయ్ హరీష్, జయరాం, రమేష్, వెంకటేష్ నాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లులు - మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్.**



**కీసర, నాగారం, డిసెంబర్ 01:(వార్తా ప్రభ)**మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ 5వ వార్డ్ శ్రీనివాస్ నగర్ కాలనీలో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజా కార్యక్రమం నేడు విజయవంతంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేసి, లబ్ధిదారుల ఇళ్లను ప్రారంభించారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ, పేద కుటుంబాలకు మరిన్ని ఇండ్లు అందేలా కృషి చేస్తామని వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి-జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ డిసెంబర్ 1(వార్తా ప్రభ)** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత అవగాహన కల్పించాలని, ఎయిడ్స్ వ్యాధి గ్రస్థుల సహాయర్థమై జిల్లాలో ఎయిడ్స్ నిర్ధారణ, కౌన్సిలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.



రికార్డు మెజారిటీ తో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎన్నికైన వి.నవీన్ యాదవ్, రాజ్య సభ సభ్యులు ఏం.అనిల్ కుమార్ యాదవ్ లను అభినందిస్తున్న అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి అయిలబోయిన రమేష్ యాదవ్ మరియు రాష్ట్ర యూత్ ఉపాధ్యకులు సి హెచ్ కిరణ్ యాదవ్ **డిసెంబర్ 1, వార్తా ప్రభ, హైదరాబాద్.**

# జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడిగా సోమచారి ఎన్నిక

**జవహర్ నగర్, డిసెంబర్ 01:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కుల సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కలిసి బీసీ ల ఐక్యవేదిక అధ్యక్షునిగా మారోజు సోమాచారీ నీ ఎన్నికల విధానంలో నిర్వహించి మెజార్టీతో ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా శనిగరం నరసింహ రజక, కోశాధికారిగా రేగోటి సురేష్ నేత ను, ఉపాధ్యక్షులుగా గొడుగు వేణు, పల్లె కృష్ణ గౌడ్, కే రాములు, మారోజు రమేష్ బాబు, రాజు యాదవ్ , నర్రా మహేష్,కర్నె సురేందర్, కార్యదర్శులు, పాక దేవేందర్, వడ్డెర మల్లేష్, అశోక్ యాదవ్, గాలయ చారి, కర్ణ కంటి పుల్లయ్య చారి, కాసోజు ఆంజనేయులు చారి, కాసోజు,యాక చారి కాసోజు రమేష్ చారి, ఈ యొక్క కార్యక్రమం బీసీల ఐక్యవేదిక ముఖ్య సలహాదారులు కారింగుల శంకర్ గౌడ్, తాటికొండ శ్రీరాములు, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, రంగుల శంకర్ నేత, భాషవో నీ కొండల్ ముదిరాజ్, కారీ0గుల రాజు గౌడ్, పీన్నోజుసుధాకర్, చారి,సోమనర్సింగారావు, లింగాల సూరిబాబు, చేతుల మీదుగా ఎన్నికైన నూతన కమిటీకి బాధ్యతలను ఇవ్వడం జరిగింది. అనంతరం ఎన్నికైన అధ్యక్షులు మారోజు సోమాచారి మాట్లాడుతూ... ఈ



ఎన్నికకు సహకరించిన మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ , ముఖ్య సలహాదారులకు, జవహర్ నగర్ వివిధ కుల సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, మరియు నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, నాపై పెట్టిన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ బీసీల హక్కుల కోసం ఉద్యమిస్తానని తెలిపారు.

# "వెన్నెల" మనసుతో సర్పంచ్ నామినేషన్!!

● పారదర్శకమైన ప్రజాసేవ అందిస్తా ● ఎల్కలపల్లి అభివృద్ధికై అహర్నిశలు పాటుపడతా ● ఎన్టీపిసి సిఎస్ఆర్ నిధులు రాబట్టడానికి పోరాటం చేస్తా ● రాజకీయాల్లో మహిళలను ఆదరించండి ● వడ్లకొండ వెన్నెల సర్పంచ్ పోటీదారు

**పెద్దపల్లి: డిసెంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**"వెన్నెల" మనసుతో సర్పంచ్ నామినేషన్ దాఖలు చేశారు ప్రముఖ స్వచ్ఛంద సేవకురాలు, ఇది మన హక్కు నిర్వాహకురాలు వడ్లకొండ వెన్నెల. సోమవారం తన అనుచరులతో కలిసి ఎల్కలపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ దాఖలు చేసిన ఆమె మీడియాతో మాట్లాడారు. డిగ్రీ చేసిన తాను పారదర్శకమైన ప్రజాసేవ అందిస్తా అని తెలిపారు. ఎల్కలపల్లి గ్రామ అభివృద్ధికై అహర్నిశలు పాటుపడతా అని అన్నారు. తనని సర్పంచ్ గా ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాల అవకాశం కోసం కృషి చేస్తా అని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఎన్టిపిసి సిఎస్ఆర్ నిధులు రాబట్టడం కోసం పోరాటం చేస్తానని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిత్య పారిశుద్ధ్య కార్యక్రమాలు బలపరుస్తానని అన్నారు. అంతర్గత రోడ్లు, మంచినీటి సౌకర్యం, లైటింగ్ వ్యవస్థ మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాల్లో మహిళలను ఆదరించండి అని గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు.




# ఎమ్మెల్యే దంపతుల ఆశీర్వాదమే కొండంత బలం!!

● ఆకెనపల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా ● ప్రజాభిమానం, ఎమ్మెల్యే సహకారంతో నామినేషన్ దాఖలు ● సర్పంచ్ అభ్యర్థి గాదె స్రవంతి సుధాకర్



పెద్దపల్లి/ రామగుండం: డిసెంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండం ఎమ్మెల్యే దంపతులు రాజ్ ఠాకూర్ , మనాలి ఠాకూర్ ఆశీర్వాదమే కొండంత బలం అని ఆకెనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గాదె స్రవంతి సుధాకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం సుమారు 300 మంది మద్దతుదారులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ...... ఆకెనపల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజాభిమానం, ఎమ్మెల్యే సహకారంతో నామినేషన్ దాఖలు చేసినట్లు, ప్రజాసేవ, రాజకీయ సేవ చేసే అవకాశం కల్పించాలని, తమకే ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

# దశల వారీగా డివిజన్ లోని మురుగునీటి సమస్యతో పాటు పలు సమస్యలకు పరిష్కారం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హామీ**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 1 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలోని పలు సమస్యలపై సంబంధిత అధికారులు,స్థానికవాసులతో కలిసి పాదయాత్ర చేపట్టిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.కార్పొరేటర్ మాట్లాడుతూ... చాలా కాలంగా సురభి కాలనీలో ఎదురవుతున్న మురుగునీటి సమస్యను రెండు వారాల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు.స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.పారిశుద్ధ్యం పనులలో భాగంగా చెత్త సేకరణపై ఆరా తీశారు.తడి పొడి చెత్త వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు.త్రాగునీటి క్లోరినేషన్, దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండ,విద్యుత్ వైర్లు ఇండ్లపై వేలాడకుండా వైర్లను సక్రమంగా సరైన పద్ధతిలో సమాకూర్చాలని ఎలక్ట్రికల్ సిబ్బందికి సూచించారు.డివిజన్లో దశలవారిగా మురుగు నీటి లీకేజీ సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. అనంతరం స్థానిక ప్రజలను ఆత్మీయంగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ సూచనలు,సలహాలతో ఈ డివిజన్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధిలోకి తీసుకువస్తామని అన్నారు.అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామన్నారు.ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం డిఈ ఆనంద్,ఏఈ భాస్కర్,డాక్టర్ అమహెూ ఏ ఎం హెచ్ ఓ శ్రీకాంత్ రెడ్డి,వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి,ఏఎంసీ శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,టాక్స్ ఇన్స్పెక్టర్ దీపక్,సురభి కాలనీవాసుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఆర్ వెంకట్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ,సందయ్య నగర్ కాలనీ అధ్యక్షులు బస్వరాజ్,సెక్రటరీ సి.వి భాను,వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఏ జయకృష్ణ,జాయింట్ సెక్రెటరీ జితేందర్ రెడ్డి,సలహాదారులు ఎస్ ఏ చంద్రశేఖర్,ఆర్ కోదండరావ్, ఆర్ శ్రీనివాస్,యూత్ ప్రెసిడెంట్ పూజిత్ సాయి, వీ.స్వరూప్, ఎలక్ట్రికల్ సిబ్బంది,శానిటేషన్ సిబ్బంది, వాటర్ వర్క్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "గ్లోబల్ సమ్మిట్ కోసం రాచకొండ సిపి సమీక్ష

**- శాఖలందరికీ స్పష్టమైన ఆదేశాలు".**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజకొండ సిపి సుధీర్ బాబు.**



**ఎల్బీనగర్ /వార్తప్రభ ( డిసెంబర్ 1):** కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై రాచకొండ సిపి సుధీర్ బాబు, అడిషనల్ డీజీ డి.ఎస్. చౌహాన్తో కలిసి విభాగాల వారీగా సమీక్ష నిర్వహించారు. సమ్మిట్కు దేశ విదేశాల



నుండి వచ్చే డెలిగేట్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. విద్యుత్, ఇంటర్నెట్, రవాణా, పారిశుద్ధ్యం, భద్రత, వైద్య శిబిరాలు, హెలిప్యాడ్లు, పార్కింగ్ ఏర్పాట్లు పర్యవేక్షణలో తప్పులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. రోడ్లు పరిశుభ్రంగా ఉంచి చెత్తను తరచూ తొలగించాలని, ఫైర్ సేవలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నంలో 93 శాతం పెన్షన్స్ పంపిణీ

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 01(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలో సోమవారం సాయంత్రానికి 93 శాతం పెన్షన్స్ పంపిణీ పూర్తి అయినట్లు ఎంపీడీవో శకుంతల తెలిపారు. అర్హులందరికీ 1 తారీఖున ఉదయమే సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్లి అందజేస్తున్నారని తెలిపారు. సోమవారం ఎంపీడీవో శకుంతల పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలో మొత్తం పెన్షన్స్ 4743 గాను 2,03,24,500/- రూపాయలు విడుదల చేసినట్టు తెలిపారు.

## వార్తా ప్రభ

# హైదరాబాద్

## "కిక్"లకు మెడల్స్, "పంచ్"లకు పథకాలు!!

***నేషనల్ కరాటే కాంపిటీషన్లో రెడ్ డ్రాగన్ అదుర్స్***

***కఠోర శ్రమకు తోడైన గురువుల మార్గదర్శకత***

***25 పథకాలతో "ఔరా!!" అనిపించిన స్టూడెంట్స్***



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**"కిక్"లకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్, "పంచ్"లకు 25 పథకాలు వచ్చాయి. వివరాల్లోనికి వెళితే..... నవంబర్ 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు విశాఖపట్నం గాజువాకలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో గోదావరిఖని కరాటే మొండయ్యకు చెందిన రెడ్ డ్రాగన్ కరాటే ఇన్స్టిట్యూట్ స్టూడెంట్స్ అదరగొట్టారు. ఒక్కొక్కరిని చిత్తు చేసి 25 పథకాలను సాధించారు. ఈ సందర్భంగా సోమవారం రామగుండం ఎమ్మెల్యేని కలిసి అతని ఆశీర్వాదం తీసుకున్నారు విజేతలు. కఠోర శ్రమకు గురువుల మార్గదర్శకత తోడైతే మెడల్స్ రావడం సహజమని ఎమ్మెల్యే కితాబు ఇచ్చారు. 25 పథకాలతో "ఔరా!!" అనిపించిన స్టూడెంట్స్ రాబోవు రోజుల్లో సైతం ఇలాగే మెడల్స్ సాధించాలని కంగ్రాట్యులేట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ మొండయ్య, సీనియర్ కోచ్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

***- ఎమ్మెల్యే కెపి. వివేకానంద్***



**కుత్బుల్లాపూర్, డిసెంబరు 1, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ సుభాష్ నగర్ పైప్లైన్ రోడ్డులో నూతనంగా చేపడుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వివిధ శాఖల అధికారులతో సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను దాదాపు 56 కోట్ల రూపాయలతో చేపడుతున్నామని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, పేట్ బషీరాబాద్ ఏసిపి వెంకట్ రాంరెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్, జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ ఈఈ శ్రీనాథ్ రెడ్డి, డీఈఈ వెంకట రమణ, ఏఈఈ శోభన్ జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవపేతంగా శ్రీకృష్ణ ఆలయంలో గీతా జయంతోత్సవం గీతా పారాయణం




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 01 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భగవద్గీత జయంతి సందర్భంగా ప్రొద్దుటూరు శ్రీకృష్ణ ఆలయంలో గీతా పారాయణం సభ్యులతో పాటుగా కార్యవర్గ సభ్యులందరూ పాల్గొని గీతా పారాయణం, కుంకుమాభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు, కురుక్షేత్ర యుద్ధము నందు అర్జునకు శ్రీకృష్ణ భగవానుడు ఉపదేశించిన భగవద్గీత జనయించిన రోజు గీతా జయంతి.భగవద్గీతను పంచమ వేదంగా హిందువులు భావిస్తారు .ఎంతో పవిత్రత గలిగిన భగవద్గీతను ప్రతి హిందువు ప్రతిరోజు పఠించాలని పెద్దలు ఉద్బోధిస్తారు.ప్రతిరోజు భగవద్గీతను పఠించే వానికి క్రోధం, లోభము, మోహము, భయము, మదమాత్సర్యాలు ఉండవని అంటారనీ,భగవద్గీత లోనే జీవిత సారాంశం అంత ఉన్నదన్నారు,వీదేశీయులు సైతం పర్సనాలిటీ డెవలప్మెంట్ గా భగవద్గీత ను పఠిస్తున్నారన్నారు.భగవద్గీత పారాయణ సభ్యులు శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం తరపున ఈరోజు దాదాపు 500 మందికి అన్న ప్రసాదం (పాయసం,చిత్రాన్నం, వంకాయ,పప్పు,రసం ,పెరుగు,వడియాలు, మామిడి ఊరగాయ, అరటిపండు)వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పామిడి రామసుబ్బన్న యాదవ్, అధ్యక్షుడు దాసరి బాలసుబ్బరాయుడు యాదవ్, కోశాధికారి వెంకటయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు వేల్పుల భాస్కర్ యాదవ్, మాచినేని సుబ్రహ్మణ్యం యాదవ్, కుల్లు సంజీవరాయుడు యాదవ్, కమిటీ సభ్యులు పిట్టా సుబ్బయ్య, మేకల నాగయ్య, జయచంద్ర, రామ్మోహన్, బాబు , గంగరాజు,మునెయ్య, కార్యదర్శి అర్ వేంకటరమణ, సంగటి రవీంద్ర యాదవ్ మొదలగువారు పాల్గొన్నారు.,గుడి పూజారి జానకీపతి మురళీ మోహనరావు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆయనకు చెదోడుగా, వాచ్మెన్ టి.వి.రమణ, మరియు నాగమల్లేషు సహాయకారిగా వ్యవహరించారు.

# ఎడిటోరియల్

## వైసీపీ ఇంటర్నల్ డిస్కర్షన్: అంబటితో ప్రయోజనం ఏంటి ..?

పార్టీ తరఫున గళం వినిపించే నాయకుల ద్వారా ఆ పార్టీకి మేలు జరగాలి. కనీసంలో కనీసం ఓటు బ్యాంకు అయినా.. దక్కాలి. పోనీ.. కొత్త ఓటు బ్యాంకు లేకపోయినా.. రాకపోయినా.. ఉన్న దానినైనా కాపాడుకునే ప్రయత్నం చేయాలి. ఈ విషయంలో వైసీపీ నాయకులు కొందరు చేస్తున్న అతివిమర్శలు ఆ పార్టీకి శరాఘాతంగా మారుతున్నాయి. మాజీమంత్రి అంబటి రాంబాబు ఈ విషయంలో ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నారని.. వైసీపీ నాయకులే చెబుతున్నారు. అంబటి రాంబాబు చేస్తున్న వ్యాఖ్యలతో వైసీపీ నాయకుల మాట ఎలా ఉన్నా.. పార్టీ ప్రస్థానం, పార్టీ గ్రాఫ్ దారుణంగా దెబ్బతింటున్నాయని నాయకులు చెబుతున్నారు. గత నెలలో ఆయన తిరుమల పర్యటనకు వెళ్లి వచ్చాక చేసిన వీడియో కూటమి ప్రభుత్వానికి మంచి మార్కులు వేసింది. ఇదేసమయంలో వైసీపీ హయాంలో తిరుమలను భ్రష్టు పట్టించారన్న చర్చ మరోసారి తెరమీదికి వచ్చింది. దీంతో సదరు వీడియో ను తొలగించాల్సి వచ్చింది. ఇక, రాజధాని అమరావతికి భూములు మరిన్ని తీసుకోవాలని ప్రభుత్వం భావించింది. రాజధానిని కేవలం మునిసిపాలిటీగా కాదు.. మహానగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్న నేపథ్యంలో మరిన్ని భూములు అవసర మని చంద్రబాబు చెబుతున్నారు. అయితే.. దీనిపై వైసీపీ స్టాండ్ ఏంటో చెప్పలేదు. వాస్తవానికి పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత.. మూడు రాజధానులను భుజాలపైకి ఎత్తుకున్నారు. దీంతో అమరావతి ఉద్యమం వచ్చింది వైసీపీ ఓటమికి ఇది ప్రధానంగా దారి తీసింది. పోనీ.. ఆ తర్వాతైనా పార్టీలో మార్పు కనిపించాలి. ఇది ఎలా ఉన్నా.. మరోసారి అంబటి రాంబాబు అమరావతి పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "నా కర్మ కాకపోతే ఏపీకి అంతర్జాతీయ స్థాయి రాజధాని దేనికి?మనం అంత గొప్పా?మనకి ఢిల్లీ కంటే పెద్ద రాజధాని అవసరమా?తినడానికి తిండి లేదు కానీ మీసాలకు సంపెంగ నూనె కావాలంటే ఇదేగా?" అంటూ చాలా అవహేళనగా మాట్లాడారు. ఇది రాజధానిలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు వచ్చింది. దీంతో పార్టీకి మరింత ఇబ్బంది తలెత్తింది. ఈ నేపథ్యంలో అంబటితో ప్రయోజనం ఏంటన్నది వైసీపీలో జరుగుతున్న చర్చ.

## మరుపిళ్ళ తిరుమలేశ్వరరావుకి ఘన నివాళులర్పించిన రాష్ట్ర బీ సీ సంఘం నేత కొనకళ్ళ బుల్లయ్య,

### పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,కూటమి కార్పొరేటర్లు, నగరాల కుల బంధువులు, అభిమానులు...





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల మృతి చెందిన నగరాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ళ తిరుమలేశ్వర రావు దశదిన కర్మ ఆదివారం వన్ టౌన్ , మాడపాటి క్లబ్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కొనకళ్ళ బుల్లయ్య, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కార్పొరేటర్లు మరుపిళ్ల రాజేష్, మహాదేవు అప్పాజీ రావు, మైలవరపు రత్నకుమారి దుర్గారావు, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) అత్తలూరి ఆదిలక్ష్మి పెదబాబు, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్లు మరుపిళ్ల తిరుమలేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.. తిరుమలేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు..ఆయనతో ఉన్న తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.రాజకీయాలకతీతంగా పలు పార్టీల నేతలు నగరాల కుల బంధువులు పాల్గొని మారుపిళ్ల కు ఘన నివాళులర్పించారు.

# నాన్న మాటలు



స్ఫూర్తినిచ్చే మాటలు
సుగంధాల తోటలు
అభివృద్ధికి బాటలు
మేలి పసిడి మూటలు
పదిమందికి స్ఫూర్తిగా
త్యాగమయ క్రొవ్వొత్తిగా
ఉండాలోయ్! జీవితము
పేదోళ్లకు కోటగా
బ్రతకంతా బాటగా
జీవజలపు ఊటగా
తప్పక ఉండాలోయ్!
ఆదర్శమవ్వాలోయ్!
దారి చూపు గురువుగా
ఉపకరించు తరువుగా
ఇలలోన బ్రతకాలి
దేశకీర్తి నిలపాలి

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

# వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా సాంబశివరావుకు రాష్ట్ర స్థాయిలో అవార్డు

### ఎయిడ్స్ నియంత్రణ కోసం క్షేత్ర స్థాయిలో నిరంతరం కృషీవలుడు సాంబశివరావు




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 1: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఎయిడ్స్ నియంత్రణ చర్యలు కోసం నిరంతర కృషీవలుడు ఉడతా సాంబశివరావు పట్టుదల, అంకితభావంతో రాష్ట్ర స్థాయిలో అవార్డుకు ఎంపిక అయ్యారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతులు మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు.వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో ది కృష్ణ డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ మేనేజర్.సాంబశివరావుకు రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భావానిపురం లో నివాసముంటున్న ఆయన కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా సాంబశివరావు మెమొంటో, సర్టిఫికెట్లను అందుకోవడం జరిగింది. బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు, ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించినందుకు గాను సాంబశివరావుకు ఈ అవార్డును ఇవ్వడం జరిగింది. ఇదే అంశాలపై గతంలో జిల్లాస్థాయి అవార్డును పలుమార్లు అందుకొన్న సాంబశివరావు ఎయిడ్స్ నియంత్రణ కోసం తమ స్థాయిలో అధికారుల మొప్పుపొందడం అదీను రాష్ట్ర స్థాయిలో అవార్డును సొంత చేసుకోవడం పట్ల సహచర సిబ్బంది సాంబశివరావు ని అభినందించారు.

# ఘనంగా ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ 35వ వార్షికోత్సవ వేడుకలు

### సినీ హీరో సుమన్ కు ఘన సత్కారం







**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 1, (వార్తా ప్రభ ప్రతినిధి** ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ 35 వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం సాయంత్రం పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రాంగణంలో తమ్మిన గురుమూర్తి అప్పల నరసమ్మల కళావేదికపై ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ హీరో సుమన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హీరో సుమన్ ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సినీ హీరో సుమన్ మాట్లాడుతూ అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు పేరిట ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ స్థాపించి గత 35 సంవత్సరాలుగా సాంస్కృతికసేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఘంటసాల బయోపిక్ చిత్రం తీస్తున్నారని దానిలో తాను కూడా ఒక పాత్ర పోషిస్తున్నట్లు సుమన్ చెప్పారు. అలాగే సినీ హీరో కృష్ణ అభిమానులు హీరో కృష్ణ పై రూపొందించిన క్యాలెండర్ ను సుమన్ వేదికపై ఆవిష్కరించారు. గాంధీ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ళ జయప్రకాష్ మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతో అలరింప చేయడంతో పాటు సమాజాన్ని జాగృతం చేస్తాయని అన్నారు. వివిధ కళారూపాల ద్వారా ప్రదర్శనలు ఇస్తున్న ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ వారిని జయప్రకాశ్ అభినందించారు. ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ ద్వారా జాతిపిత మహాత్మా గాంధీ కి సంబంధించిన అంశాలపై అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఎస్ కే. హుస్సేన్, సెక్రటరీ రోహిణి కాంత్ (చిన్ని) తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల నృత్య ప్రదర్శనలు, మిమిక్రీ ,మ్యాజిక్ షో వంటి అంశాలు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ కరుమారి అమ్మన్ శక్తిపీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కరుమారి దాసు, నగర ప్రముఖులు యాబలూరి లోకనాథ శర్మ, ఇరుపిళ్ళ విజయలక్ష్మి, ప్రముఖ వ్యాపారవేత్త జి. బ్రహ్మయ్య, శారదా కళా సమితి అధ్యక్షులు డోకిపర్తి శంకరరావు, ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్ తమ్మిన సోనియా, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఎస్ఎస్. నాయుడు, ఎస్ కే. నజీర్, డాక్టర్ టి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ అందించిన విజయవాడ

# నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం పెజ్జోని పేట, సి కె రెడ్డి రోడ్డు, పరిసర ప్రాంతాలని పర్యటించి పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఆ ప్రాంతాల్లో గల పెన్షన్ దారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి పెన్షన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పెన్షన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలుపెట్టాలని, పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి కచ్చితంగా పెన్షన్ అందించాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 18,726 పెన్షన్లు, సర్కిల్ 2 పరిధిలో 23,549, సర్కిల్ 3 పరిధిలో 18,460 పెన్షన్లు ఉన్నాయని, వారందరికీ సిబ్బంది సకాలంలో పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తదుపరి గాంధీజీ మహిళా కళాశాల, వన్ టౌన్ వద్ద గల అన్న కాంటీన్ పరిశీలించారు. అక్కడ వచ్చిన ప్రజలతో మాట్లాడి స్వయంగా ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ పరిశుభ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, త్రాగునీరు, వాడుక నీరు నిరంతరాయంగా రావాలన్నారు. నోడల్ ఆఫీసర్లు అందరూ తమ తమ అన్న క్యాంటీన్లోని ప్రతిరోజు వీక్షించి ఎటువంటి లోపాలు ఉన్న వెంటనే సరి చేయాలని, ఎటువంటి రిపేర్లు ఉన్న వెంటనే మరమ్మతులు చేయించేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారాలను ఆదేశించారు.ఈ పర్యటనలో కమిషనర్ తో పాటు జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, అసిస్టెం మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సి డి ఓ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# శాఖధిపతులు స్వయంగా ప్రజల ఫిర్యాదులను పరిశీలించాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజలకు శాశ్వతమైన పరిష్కారాలు అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ప్రధాన కార్యాలయం తో పాటు జోనల్ కార్యాలయాల్లో జరిగే ప్రజా ఫిర్యాదులను పరిష్కార వేదికను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షిస్తూ మూడు కార్యాలయాల అధికారులతో గతవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పరిష్కరించిన దరఖాస్తులపై సమీక్షించారు. మున్సిపల్ సేవల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పురమిత్ర యాప్ లో స్వీకరించిన ఫిర్యాదులను, అధికారులు పరిష్కరించిన తీరును సమీక్షించారు. ఎప్పటికప్పుడు పురమిత్ర ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి ఫిర్యాదులో నాణ్యమైన, శాశ్వతమైన పరిష్కారం అందించాలని, ప్రజలకు పరిష్కారం చూపించాలే తప్ప వేరే శాఖపై సమస్యను మళ్లించకూడదని అధికారులను హెచ్చరించారు. శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని వచ్చిన ప్రతి ఫిర్యాదు శాఖల సమన్వయంతో పరిష్కరించాలని కమిషనర్ అన్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు తీసుకువచ్చిన ఫిర్యాదులను, శాఖధిపతులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారులకు తమ స్వయంగా వచ్చి పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని తీసుకొచ్చే విధంగా చూస్తామని తెలియపరిచారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 24 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 5, ఇంజనీరింగ్ 13, రెవిన్యూ 3, పి ఓ (యుసిడి) 1,హౌసింగ్ 1, వి ఏ ఎస్ 1 మొత్తం కలిపి 24 ఫిర్యాదులను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్రరావు, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, చీఫ్ ఇంజనీర్ ఐ/సీ పి సత్యకుమారి, బయోలజీస్ట్ కామేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్,డిఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, డి సి పి చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# చలపనాయుడుపల్లి లో తహాశీల్దారు ద్విత్వా పర్యటన

### తుఫాను ప్రభావం కారణంగా గిరిజనులకు పలు సూచనలు



**చేజర్ల డిసెంబర్ 1 (వార్తాప్రభ)** గడిచిన రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న దిత్వా తుఫాను ప్రభావం ఇంకా కొనసాగుతూ భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా చేజర్ల మండల శ్రీయుత తహశీల్దారు ఆర్ మస్తానయ్య సోమవారం పెళ్లేరులోని మజరా గ్రామం అయిన చలపనాయుడు పల్లి ఎస్.టి కాలనీని ఆయన సందర్శించారు.అక్కడి ప్రజల అవసరాలు సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఎవరికి ఎటువంటి ప్రమాదం జరిగిన వెంటనే తెలియజేయాలని ఎప్పటికప్పుడు మండలం కార్యాలయం సిబ్బంది మీకు అందుబాటులో ఉన్నారని అక్కడ ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్శన సందర్భంగా ఈ కార్యక్రమంలో చేజర్ల మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వారు మరియు పెళ్లేరు గ్రామ రెవెన్యూ అధికారి మండల తహాశీల్దారుతో పాటు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఉప్పలపాటి అనిల్ దంపతుల అన్న ప్రసాద వితరణ





**కనిగిరి డిసెంబర్ 1 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం పామూరు పట్టణంలో ప్రసిద్ధి చెందిన అనిల్ గార్డెన్స్ అధినేత ఉప్పలపాటి అనిల్ ధర్మపత్ని శ్రీమతి మౌనిక కుమార్తె కీర్తిక కుమారుడు నితిన్ కార్తికేయ లు అయ్యప్ప స్వామి దేవస్థానంలో మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నపూర్ణాదేవి మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఉప్పలపాటి అనిల్ దంపతులు హారతి వెలిగించి అయ్యప్ప స్వాములకు, భవాని స్వాములకు, శివ స్వాములకు, గోవింద స్వాములకు, ఆంజనేయ స్వాములకు హారతి అందించి అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్యలు స్వామివారి చిత్రపటాన్ని ఉప్పలపాటి అనిల్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

## బాక్సింగ్ లో కెబిఎన్ కు ఆరు బంగారు పతకాలు



**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 1:- (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్ర లయోలా కళాశాలలో గత నెల 27వ తేదీన జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల బాక్సింగ్ పోటీల్లో తమ విద్యార్థులు పురుషులు, మహిళలు రెండు విభాగాల్లోను స్వర్ణ పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. ఆయా విభాగాల్లో ఎ.చరణ్, పి.యశ్వంత్, పి. శ్రీ వైష్ణవ కృష్ణవంశీ, వి. రక్షిత, దీపాంజలి, మైనా బంగారు పతకాలు సాధించారన్నారు. త్వరలో పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ లో జరుగబోయే అఖిల భారత విశ్వవిద్యాలయాల స్త్రీల బాక్సింగ్ పోటీల్లో కృష్ణా విశ్వవిద్యాలయ ప్రతినిధులుగా తమ విద్యార్థులు వి.రక్షిత, దీపాంజలి, మైనాబీ పంజాబ్ లోని కురుక్షేత్ర యూనివర్శిటీలో జరుగబోయే అఖిల భారత విశ్వవిద్యాలయాల పురుషుల బాక్సింగ్ పోటీల్లో కృష్ణా యూనివర్శిటీ ప్రతినిధిగా పి.యశ్వంత్ పాల్గొంటాడని చెప్పారు. సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ తమ విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ విభాగాధిపతి డి.హేమచంద్రరావును అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, బాక్సింగ్ కోచ్ ప్రవీణ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన కుంచె దుర్గా ప్రసాద్

**మచిలీపట్నం** డిసెంబర్ 01 **:(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి , మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ఆదేశాల ప్రకారం పోతేపల్లిలో సోమవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని బాబు పింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ తలారి సోమశేఖర్ గ్రామ పార్టీ కార్యదర్శి కమ్మిల మధు మహిళా అధ్యక్షురాలు నారగాని వాణి యూనిట్ ఇంచార్జ్ శేషు మండల బీసీ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం కాగిత గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్ని బూత్ కన్వీనర్ పోతేపల్లి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం డిసెంబర్ 01 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పింఛనుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పింఛన్లు అందిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం ఉదయం మంత్రి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) ఛైర్మన్ బండి రామకృష్ణ తదితర నాయకులతో కలిసి నగరంలోని 16వ డివిజన్లో పర్యటించి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. డయాలసిస్ పేషంట్ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రూ. 10 వేలు, అదేవిధంగా పక్షవాతం బాధితుడు చందాల ఆదినారాయణ వరప్రసాద్ కు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 15 వేల పింఛను అందించారు. మంత్రి లబ్ధిదారులతో ముచ్చటించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు డివిజన్లోని ఐదు రోడ్ల సెంటర్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హులైన పల్లపోతు సురేంద్ర, మానేపల్లి పుల్లారావు అనే ఇరువురు లబ్ధిదారులకు సొంత స్థలంలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ ఆర్థిక సహాయం మంజూరు పత్రాలను అందించారు. అనంతరం మంత్రి పింఛన్ లబ్ధిదారుడు చందాల ఆదినారాయణ వరప్రసాద్ గృహం వద్ద మీడియాతో మాట్లాడారు. ప్రతి నెలలో మొదటి తారీకునే తెల్లవారుజాము నుంచి పింఛన్ల పంపిణీ పకడ్బందీగా చేపడుతున్నామన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మొదటి తారీఖున ఆదివారం లేదా ప్రభుత్వ సెలవు వస్తే దానికి ముందు రోజునే ప్రభుత్వ యంత్రాంగం పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 64 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతి నెలా 2,730 కోట్లతో సంవత్సరానికి దాదాపు రూ. 35 వేల కోట్లను పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలుపుతూ, దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వనంతగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద మొత్తంలో పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కృష్ణాజిల్లాలో 2.30 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతి నెల పింఛన్లు అందిస్తున్నామని, బందరు పట్టణంలో దాదాపు 18 వేల పింఛన్లు, బందరు మండలంలో 12వేల పింఛన్లు తెల్లవారుజామున మొదలుపెట్టి మధ్యాహ్నానికి నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు, డయాలసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు, వితంతువులు, వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు చొప్పున పేదలకు పింఛన్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఆదాయ వనరులను పెంచుకొని సమయానికి పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. దీనితోపాటు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలుపుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం, విద్యార్థులకు తల్లికి వందనం, రైతన్నకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం కల్పించి సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చామని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. పర్యటనలో భాగంగా మంత్రి ఐదు రోడ్ల సెంటర్లో హనుమకొండ లక్ష్మి నడుపుతున్న అయ్యప్ప టీ స్టాల్ ను సందర్శించి తేనీటిని సేవించారు. ఆమెతో ముచ్చటిస్తూ బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో నాటి రోజులను గుర్తు చేసుకుంటూ డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ టీ షాపులో స్వయంగా కాఫీని తయారు చేసి వినియోగదారులకు అందించారు. సహాయంగా మంత్రి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కాఫీ తయారీ ముడి పదార్థాలను డీసీఎంఎస్ ఛైర్మన్ కు అందించారు. లబ్ధిదారుడి అభిప్రాయం: చందాల ఆదినారాయణ వరప్రసాద్, 16వ డివిజన్, మచిలీపట్నం. రాష్ట్ర ముఖ్యమంత్రి మాలాంటి దివ్యాంగులకు పెద్ద మొత్తంలో పింఛన్లు పెంచి అండగా నిలిచారు. ఎవరి మీద ఆధారపడకుండా ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ తో గౌరవంగా జీవిస్తున్నాం. దేవుడు మాకు లోపాన్ని కలిగించినా.. ముఖ్యమంత్రి సమయానికి పింఛన్లు అందించి ఆదుకుంటున్నారు. వికలాంగులకు మోటర్ వాహనాలు అందించి సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, 16వ డివిజన్ కార్పొరేటర్ దింటకుర్తి సుధాకర్, న్యాయవాది సోడిశెట్టి బాలాజీ, లోగిశెట్టి స్వామి, బచ్చు అనీల్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ద్వేషంచండి ఎయిడ్స్ వ్యాధిని ఆదరించండి రోగిని....డాక్టర్ శ్రావ్య.




**మచిలీపట్నం డిసెంబర్ 01 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ పైన అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకపూడి పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం హాస్పిటల్ డాక్టర్ శ్రావ్య ర్యాలీ ని ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల్లో ఇంకా ఎయిడ్స్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలి అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులు పైన వివక్ష చూపించడం చట్టరీత్యా నేరం అన్నారు. ప్రిన్సిపాల్ పి లక్ష్మి మాట్లాడుతూ మా కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ద్వారా అవగాహనా ర్యాలీలు అవగాహనా సదస్సులు నిర్వహిస్తుట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాథ్ బాబు అధ్యాపకులు హిరణ్మయి, సాజిదా సుల్తానా ,జ్యోతి ,స్పందన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

## ఇంటింటికీ వెళ్లి పింఛన్ అందించిన నాగేశ్వరరెడ్డి - రెడ్డిగూడెంలో సేవాస్ఫూర్తికి ప్రజల ప్రశంసలు



**రెడ్డిగూడెం డిసెంబర్ 01 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రెడ్డిగూడెం గ్రామంలో శనివారం ఉదయం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం విశేష స్పందనతో సాగింది. పింఛన్ అందించడానికి పెన్షన్ దారులను కార్యాలయాలకు రమ్మని కాకుండా, ఇంటింటికీ వెళ్లి వారి చేతుల్లోనే పింఛన్ అందజేయడం ద్వారా తెలుగుదేశం పార్టీ నాయకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి సేవా భావాన్ని ప్రతిబింబించారు. ఉదయం నుంచే గ్రామంలోని వీధులంతా తిరుగుతూ,వృద్ధులు, వికలాంగులు, విధవలు, ఒంటరి మహిళలు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తూ,ప్రతి ఇంటి వద్ద ఆగి వారి ఆరోగ్యం, అవసరాలను అడిగి నాగేశ్వరరెడ్డి తెలుసుకున్నారు. "పింఛన్ కేవలం ఒక ఆర్థిక సాయం కాదని అది ఒక గౌరవం అని అన్నారు. వృద్ధుల చేతిలో చేరే ఈ మొత్తం, జీవనంలో భరోసా, మనోధైర్యానికి ప్రతీక." అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం, వృద్ధుల కోసం, బలహీన వర్గాల కోసం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్టీఆర్ భరోసా పథకం, ఆంధ్రప్రదేశ్ సంక్షేమ చరిత్రలో ఒక మైలురాయి అన్నారు. పింఛన్లను ప్రభుత్వ ఆఫీసులు, క్యూలు, సమస్యలతో కాకుండా ం వారి ఇంటి ముందుకు తీసుకురావడం తెలుగుదేశం పార్టీ సంస్కృతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ యూత్ అధ్యక్షులు పిడపర్తి మోహన్ రెడ్డి పలువురు స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు.



యాదవులకు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ నీ కోరిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ **వార్తా ప్రభ, విజయవాడ**

# మీకోసం కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యత

**- జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు.**



**మచిలీపట్నం డిసెంబర్ 01 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల సమస్యలను స్పష్టంగా తెలుసుకొని వాటిని చట్టపరిధిలో పరిష్కరించి న్యాయం అందించడానికి కృష్ణా జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు అన్నారు. మీకోసం కార్యక్రమానికి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి. నాయుడు ప్రజల వద్ద నుండి ఫిర్యాదుల స్వీకరించారు.

**మీకోసం కార్యక్రమానికి 35 ఫిర్యాదులు లలో కొన్ని వివరాలు.** అవనిగడ్డ నుండి సుందర్ అనే వ్యక్తి వచ్చి తాను కుటుంబ అవసర నిమిత్తం తన దగ్గర బంధువు వద్ద కొంత సొమ్ము అప్పుగా తీసుకున్నానని వడ్డీ కడుతున్నప్పటికీ, ఇంటి పైకి బలవంతంగా వచ్చి చెక్కులపై సంతకాలు చేయించుకొని దుర్భాషలాడుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు. పెనమలూరు నుండి సీత అనే వివాహిత వచ్చి తనకు వివాహం జరిగి మూడు సంవత్సరాలు కాగా పెళ్లైన నాటి నుండే అదనపు కట్నం కోసం భర్త అత్తింటివారు వేధిస్తున్నారని, అంతేకాక పలుమార్లు చిత్రహింసలకు గురిచేసి హింసిస్తున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు. బంటుమిల్లి నుండి సాకేత్ అనే యువకుడు వచ్చి తాను పీజీ పూర్తి చేసి ఖాళీగా ఉండగా తన స్నేహితుడు ఒకరు 2 లక్షలు కడితే మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి సంవత్సరం క్రితం డబ్బు కట్టించుకున్నాడని, ఉద్యోగం గూర్చి అడిగితే ఎటువంటి సమాధానం లేకపోగా బెదిరింపులకు పాల్పడుతున్నాడని న్యాయం చేయమని ఫిర్యాదు.

## పాఠశాలల్లో సుజనా ఫౌండేషన్ ఇన్నోవేషన్, ఐ ఓ టీ, ఏ ఐ డిజిటల్ ల్యాబ్ బోధన ను అభినందించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ..




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గంలో మాదిరిగా మిగతా ప్రభుత్వ పాఠశాలల్లో ఏ ఐ ల్యాబ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్న కలెక్టర్..పశ్చిమ లోని జి.ఎన్.ఆర్.ఎంసి ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యార్థులకు డిజిటల్ పద్ధతులు ద్వారా బోధన అందిస్తున్న సుజనా ఫౌండేషన్, సీడ్స్ ఇంపాక్ట్ ఐ. ఓ .టీ ల్యాబ్ పట్ల ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి రామ రాజ్య నగర్, జీ ఎన్ ఆర్ ఎం సీ ప్రభుత్వ పాఠశాలలో గత ఏడాది ప్రారంభించిన ఐ ఓ టీ, ఏ ఐ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు విజయవంతంగా డిజిటల్ పద్ధతుల్లో పాటలను బోధిస్తున్నారు. ఈ ఇన్నోవేషన్ ఐ ఓ టీ ల్యాబ్ గురించి తెలుసుకున్న కలెక్టర్ లక్ష్మీశా ఇటీవల ఆ పాఠశాలను సందర్శించి ల్యాబ్ ను



పరిశీలించి సంతృప్తి చెందిన విషయం తెలిసిందే. ఆయన ఆదేశాలతో సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో పీజీ ఆర్ ఎస్ కార్యక్రమం సందర్భంగా ఈ ఐఓటీ ల్యాబ్ ను ప్రదర్శించారు. సుజనా ఫౌండేషన్, సీడ్స్ ఇంపాక్ట్ సిబ్బంది జి.ఎన్.ఆర్ఎం సి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే ప్రదర్శించిన ఐ ఓ టీ ల్యాబ్ పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.. కలెక్టర్ లక్ష్మీశా పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు.. ఐ ఓ టీ ల్యాబ్ ల ద్వారా విద్యార్థులు నేర్చుకున్న పాటాలు కలెక్టర్ కు వివరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ..ఇన్ఫర్మేషన్స్ ఫర్ గ్రోత్ త్రూ ఎంకరేజింగ్ ఇన్నోవేషన్స్ అనే లక్ష్యంతో జిల్లా కేంద్రాల్లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఈరోజు సుజనా ఫౌండేషన్, సీడ్స్ సంస్థల ద్వారా ఐఓటీ లాబ్ ఎలా ఉంటుంది, దానివల్ల ప్రయోజనాలు ఎలా ఉంటాయి, విద్యార్థులు ఏమి నేర్చుకుంటారు అనే అంశం పై కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి గారి చొరవ అభినందనీయ మన్నారు. సీడ్స్ అకాడమిక్ మేనేజర్ నర్సింగ్ దాస్, సిబ్బంది వేణుగోపాల్,ప్రణతి జీ ఎన్ ఆర్ ఎం సీ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు..

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-డీసీపీ బి.లక్ష్మీనారాయణ

**గంగినేనిపాలెం, సున్నంపాడు గ్రామాలలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన**



**మైలవరం డిసెంబర్ 01 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ బి.లక్ష్మీనారాయణ వెల్లడించారు. విలేజ్ సందర్శనలో భాగంగా జి.కొండూరు మండల పరిధిలోని గంగినేనిపాలెం, సున్నంపాడుగ్రామాలలో సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ లు, ఆన్లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ పోలీసుల వద్దకు విచిత్రమైన కేసులు వస్తున్నాయని,చిన్న వయస్సులోనే ప్రేమించుకున్నామని మాకు పెళ్లి చేయండని మైనర్లు అడగటం, తల్లిదండ్రులను ఎదిరించడం వంటి నేర ప్రవృత్తి పెరిగిపోతుందని అన్నారు. దీనంతటికీ కారణం ఆ కుటుంబంలో ఉన్న పరిస్థితులేనని, తల్లిదండ్రులు చక్కదిద్దక పోతే చిన్నపిల్లలు దారి తప్పుతారని తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంటే భయం లేదని అందుకు కారణం వారిని దండించడానికి వీలు లేకుండా పోయిందని అన్నారు. చిన్నపిల్లలు ఎక్కువ శాతం తల్లిదండ్రుల దగ్గరే ఉంటారని వారిని సక్రమమైన మార్గంలో నడిపిం చాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న వాటికి గొడవలు పడి కొట్లాట్లకు పోయి కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరిగి తమ సమయాన్ని వృథా చేసుకోవడంతో పాటు ఆర్థికం గా నష్టపోతున్నారని అన్నారు. ఏసీబీ వై. ప్రసాద రావు మాట్లాడుతూ గతంలో దొంగలు ఇంట్లో చొరబడి డబ్బులు కొట్టేసేవారని ఇప్పుడు డిజిటల్ మోసాలకు పాల్పడుతూ సెల్ఫోన్లో డబ్బులు కొట్టేస్తున్నారని అన్నారు. ఈ సైబర్ నేరాలను అరికట్టేందుకు బ్యాంకర్లతో సమావేశమై వారితో చర్చించి సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నేడు చాలామంది అకౌంట్లలో నుంచి సైబర్ మోసగాళ్లు ఒక్క ఓటీపీ తో లక్షలు కొట్టేస్తున్నారని తెలిపారు. అలాగే ఇన్వెస్ట్మెంట్ మోసాలు కూడా జరుగుతున్నాయని తెలియ జేశారు. వాహనాలను నిర్లక్ష్యంగా, హెల్మెట్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు గురవుతున్నారని తెలిపారు. బైక్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామాలలో ఎవరికైనా ఇబ్బంది కలిగితే 112 కు కాల్ చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం సీఐ దాడి చంద్రశేఖర్,ఎస్ఐ సతీష్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**చేజర్ల డిసెంబర్ 01 (వార్తాప్రభ)** మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల జరిగింది. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనతో మరియు ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు ఆదేశాలతో గొల్లపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు 24 ఎల్ సోమశిల కాలువ చైర్మన్ ఉడత హజరత్తయ్య ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులం దరికీ పెన్షన్ పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లు పెంచి పెన్షన్ దారులను ఆదుకున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

**తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ మానం గురవయ్య కు**

## సంతాపం ప్రకటించిన, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, దారపనేని



**కనిగిరి డిసెంబర్ 1 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్ల పాడు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మానం గురవయ్య (70) సోమవారం మృతి పట్ల కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి గత 50 సంవత్సరాలుగా అత్యంత సన్నిహితులైన మానం గురవయ్య లేని లోటు తీర్చలేనిది అన్నారు. నా తండ్రి, నా తల్లి, నేను సర్పంచులుగా గెలుపునకు విశేష కృషి చేసిన మానం గురవయ్య రుణం తీర్చుకోలేని ది అని దారపనేని చంద్రశేఖర్ మానసిక ఆవేదన వ్యక్తం చేశారు. పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీ బోట్ల నాగార్జున, మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, వెంగమ్మ, డబ్బు కొట్టు ఆది లక్ష్మమ్మ, మాజీ సర్పంచులు దారపనేని భూమమ్మా, జనార్దన్ రావు, నక్కల గండి నీడి సంఘం మాజీ చైర్మన్ అద్దంకి మాల్యాద్రి, మాజీ ఉపసర్పంచ్ అద్దంకి బాల నాగయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, తాళ్లూరి రామయ్య, మానం మల్లికార్జునరావు, అండ్ బ్రదర్స్ , బొడ్డు సుధాకర్ అండ్ బ్రదర్స్, మక్కా నాగరాజు, మానం వెంగళరావు, మానం కొండలరావు, చెనికల వెంగళరావు తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## చేజర్ల పంచాయితీలో ఎన్టీఆర్ పింఛన్లు పంపిణీ





**చేజర్ల డిసెంబర్ 01 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు ఆదేశాల మేరకు తాళ్లూరి గిరినాయుడు చేజర్ల గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి లక్ష్మీనరసారెడ్డి చేజర్ల మండల సొసైటీ అధ్యక్షులు బూదళ్ళ వీరాఘవరెడ్డి మరియు టిడిపి పార్టీ మండల ఎస్.సి సెల్ నాయకులు సోమవరపు హజరత్తయ్య పాల్గొని పెన్షన్ దారులకు పెన్షన్ నగదు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వృద్ధులకు 3000 ఇవ్వడం జరిగితే మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 4000 వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు విఆర్ఓ ఖలీల్ వీఆర్ఏ ప్రకాష్ మరియు పెన్షన్ దారులు పాల్గొన్నారు

## 28వ డివిజన్ లో పర్యటించిన చైర్మన్

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 01(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28వ డివిజన్ ఇందిరానగర్ లో మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు సోమవారం నాడు పర్యటించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి జనసేన పార్టీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్ పాల్గొని స్థానిక సమస్యలను చైర్మన్ కు వివరించారు. ముఖ్యంగా రోడ్డు,డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన చైర్మన్ చిట్టిబాబు మున్సిపల్ ఏఈ మౌస్మి గనియా కు వెంటనే చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. దీర్ఘకాలిక సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అజయ్, యర్రంశెట్టి నాని, వేమూరి అజయ్,మధు, రెడ్డి, హరీష్,పర్వాన్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కామినేని పుట్టినరోజు సందర్భంగా వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు.

**వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన కూటమి నాయకులు.**



**కైకలూరు డిసెంబర్ 1 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గంలో, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ సహాయంతో నిర్వహిస్తున్న కామినేని రాజేశ్వరమ్మ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ ఈరోజు ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌ను కైకలూరులో ఘనంగా ఆరంభించారు.ప్రారంభ కార్యక్రమంలో కైకలూరు మాజీ శాసన మండలి సభ్యులు కమ్మిలి విట్టల్ రావు, పోలవరపు రాణి, కైకలూరు మండల అధ్యక్షులు అడివి వెంకట మోహన్ కృష్ణ, బొమ్మన బోయిన విజయలక్ష్మి, బీజేపీ నాయకులు కీర్తి రాంప్రసాద్, కొల్లు బాబి, జనసేన నాయకులు సుధా, పెనుమచ్చ ప్రసాద్ రాజు, బీసీ చైర్మన్ వాసు, పెరుగు నాగరాజు, జనసేన నాయకుడు రాజు, కాంట్రాక్టర్ కృష్ణంరాజు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొని టోర్నమెంట్‌ను ప్రారంభించారు.క్రీడాభిమానులు, యువత భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్టీఆర్ బరోసా పెన్షన్లు పంపిణీ చేసిన టి.డి.పి. నాయకులు



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 1(వార్తాప్రభ)**ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా ప్రభుత్వ విప్,గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గ పరిధిలోని హనుమాన్ జంక్షన్ లో పేదల సేవలో పేరుతో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, తెలుగు దేశం టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జి చిన్నాల లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ,తాడిశెట్టి శ్రీను, కొమ్మిరిశెట్టి కుమార్, కొండా నాగరాజు, కడవకొల్లు రాజేష్ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**కోడూరు, డిసెంబర్ 1(వార్త ప్రభ):**తేమ శాతంతో సంబంధం లేకుండా రైతులు వద్ద ధాన్యాన్ని ప్రభుత్వం వారు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ సహాయ కార్యదర్శి యద్దనపూడి మధు కోరారు. సోమవారం స్థానిక రైతు సంఘం నాయకులతో కలిపి కోడూరు మండల తహసిల్దార్ సౌజన్య కిరణ్మయికి వినతి పత్రం అందించారు. దిత్వా తుఫాన్ రైతులను వెంటాడుతున్న నేపథ్యంలో ప్రభుత్వమే రైతులకు అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు లేకుంటే రైతు మనవడే కరువు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆవుల బసవయ్య, రేపల్లె యోగ ప్రకాష్, పోలాబత్తిన మోహన రావు, మహమ్మద్ కరిముల్లా, కో ప్ప నాతి తాతయ్య, బాలగోపాల రామకృష్ణారాజు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలుపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ



**కోడూరు, డిసెంబర్ 1 (వార్త ప్రభ):**రైతుల వద్ద ధాన్యం కొనుగోలు పై అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని నియోజకవర్గ జనసేన యువనేత మండలి వెంకట్రామ్ అన్నారు. సోమవారం వీ.కొత్తపాలెంలో గ్రామంలో ధాన్యం కొనుగోళ్లను వెంకట్రామ్ పరిశీలించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాలతో అధికారులు వీ.కొత్తపాలెం గ్రామానికి లారీలు ఏర్పాటు చేసి ధాన్యం తరలింపు వేగవంతం చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగస్వాములు అయిన ప్రతి అధికారి, సిబ్బంది అత్యంత బాధ్యతాయుతంగా పని చేసి రైతులకు మేలు చెయ్యాలని సూచించారు.

# విశ్వగిరి శ్రీకృష్ణ గితామందిరంలో ఘనంగా ధర్మధ్వజ స్థాపన, గీతాజ్ఞాన యజ్ఞం





**తిరుపతి, డిసెంబర్ 01 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుపతిలోని విశ్వగిరిలో గల శ్రీకృష్ణ దేవాలయంలో జరుగుతున్న గీతాజ్ఞాన యజ్ఞం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ధర్మధ్వజ స్థాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఆలయ జీర్ణోద్ధారకులు, విశ్వధర్మ పీఠం అధ్యక్షులు సోంప్రకాశ్ యాదవ్ తమ చేతుల మీదుగా ధర్మధ్వజ స్థాపన గావించారు.ఈ సందర్భంగా ఎస్ సోంప్రకాశ్ యాదవ్ ప్రసంగిస్తూ, భగవద్గీత సాక్షాత్తు పరమాత్ముని ముఖపద్మం నుండి వెలువడిన దివ్య వాణి అని, అందుకే దీనికి "కృష్ణ గీత" కాకుండా "భగవద్గీత" అనే పేరు వచ్చిందని ఉద్ఘాటించారు. ఇది సనాతనమైన ఏకైక దైవ గ్రంథం అని, "దైవం ఎప్పుడూ సమస్త ప్రాణిమాత్ర శ్రేయస్సు కోసం మాత్రమే మాట్లాడుతాడని. కాబట్టి గీతలోని ప్రతి వాక్యం ఏ దేశంలోనైనా, ఏ కాలంలోనైనా ఉపయోగపడే విధంగా ఉంటుందని. ఇది ఒక దేశం లేదా మతానికి మాత్రమే పరిమితం కాదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షురాలు ఎస్. మహేశ్వరి యాదవ్ మరియు యాదవాభ్యుదయం కన్వీనర్ బొట్ల రామారావు సంయుక్తంగా మాట్లాడుతూ, గీత బోధన "నీ కర్తవ్యాన్ని నిష్కామంగా, ఫలాసక్తి లేకుండా చేయమని, ఆ పని చేసేటప్పుడు ఫలితాల గురించి తలచుకుంటూ ఉంటే మనసు పనిపై నుండి దారి తప్పుతుందని, దృష్టిని పూర్తిగా కర్తవ్యంపై కేంద్రీకరిస్తేనే ఫలితం అద్భుతంగా వస్తుందని గీత బోధిస్తుందని, భగవద్గీత కేవలం మత గ్రంథం మాత్రమే కాదని, మూలంగా అది ఒక సిద్ధాంత గ్రంథం అని, గీతలో శ్రీకృష్ణుడు అర్జునునికి చెప్పిన ప్రతి మాట ఒక విశ్వ సిద్ధాంత ప్రకటన అని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్ చైర్మన్ వై.ఎస్.యాదవ్, వాసుదేవయ్య, రమణమ్మ, హరి తదితర ఆలయ కార్యవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నూజివీడులో మండల స్థాయి మహిళా టీచర్స్ త్రో బాల్ సెలక్షన్స్.



**నూజివీడు:డిసెంబర్ 01 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు యస్ ఆర్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా టీచర్స్ కు సోమవారం త్రో బాల్ పోటీలు నిర్వహించినట్లు మండల విద్యా శాఖాదికారి దేవ వరప్రసాద్ తెలిపారు.త్రోబాల్ కోర్టును మండల విద్యాశాఖాధికారి, ప్రధానో ఫాధ్యాయు ని చేతుల మీదగా చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరము ఉపాధ్యా య క్రీడాకారులను ప్రధానోఫాధ్యాయుని పుష్పలత, మండలవిద్యాశాఖాదికారి దేవవరప్రసాద్ క్రీడాకారులను లను పరిచయము చేసుకొనుట జరిగినది.

**పోటీల్లో ఎంపికైన నూజివీడు మండల త్రో బాల్ క్రీడాకారుల వివరాలు..**డివిల్ పుష్పలత కెప్టెన్ ప్రధానోపాధ్యాయుని.సుహర్లత,గంగా భవాని, అనురాధ, నాగ జ్యోతి, సుబ్బలక్ష్మి, పద్మ, చెంగలమ్మ,లీనా, శేషు కుమారి, కృష్ణకుమారి, షాహిద,ఫిలో మిన, లత, జయమని, జ్యోతిర్మయి, సరళ కుమారి ఎంపికయ్యారు.నూజివీడు ఉప విద్యాశాఖాధికారి పి యస్ సుధాకర్, మండల విద్యా శాఖాదికారిచేతుల మీదుగా బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర, లక్ష్మి, అన్నా మణి, స్వప్న, సుకుమార్, సతీష్, నాగేశ్వర రావు, రాణి, సరళ, సహర్లత, మీనా, మంజలవాణి, ఆరతి, రాజేంద్ర ప్రసాద్, ఆలీ ఖాన్,మండలములో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నిత, ఉన్నత పాఠశాలలో పనిచేయు చున్న మహిళా ఉపాధ్యాయములు పాల్గొన్నారు.సెలక్ట్ అయిన క్రీడాకారుణులకు బత్తుల అనురాధ జీవశాస్త్రఉపాధ్యాయులు బహుమతులు అందచేయడం జరిగినది.సెలెక్ట్ అయిన డివిజన్ లెవెల్‌లో పాల్గొంటారు.

# కృష్ణా గోదావరి కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో 3000 మందికి మజ్జిగ పంపిణీ



**గుడివాడ డిసెంబర్ 01 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎన్టీఆర్ స్టేడియం నందు సుమారు 3000 మందికి పైగా అవగాహన కల్పిస్తూ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గోదావరి కృష్ణ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ గుడివాడ శాఖ వారు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. లోకల్ బాడీ డైరెక్టర్ పుట్టి రంగనాయకులు మూడెడ్ల రామకృష్ణ బొగ్గవరపు తిరుపతయ్య క్లస్టర్ అధికారి వేణు బ్రాంచ్ అధికారి వినయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై పెద్ద ఎత్తున అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ ఎలవర్తి శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ కిలారపు రంగప్రసాద్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ మాగంటి శ్రీనివాస్ డాక్టర్ వంశీకు సంస్థ తరపున వారు కృతజ్ఞతలు తెలిపారు.

# కైకలూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం.



**కైకలూరు డిసెంబర్ 1 (వార్తా ప్రభ)** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం రచ్చబండ కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు సూచనల మేరకు, కైకలూరు మండల పార్టీ అధ్యక్షుడు సింగంశెట్టి రాంబాబు (రాము) ఆధ్వర్యంలో కైకలూరు గ్రామం వైయస్సార్ కాలనీ కరగట్టులో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ పార్టీ అధ్యక్షుడు సమయం ఆంజనేయులు (అంజి), రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి ఎం.డి. గాలిబ్ బాబు, ఉండ్రామాట్ల యేసు కుమార్, జిల్లా ఆర్టీఐ విభాగ కార్యదర్శి బుర్ల కిరణ్, మడక శీను, మండల యువజన విభాగ అధ్యక్షుడు ఫిర్దోస్ ఖాన్, తోట మాధవ, సుంకర శివ, బోను ప్రకాష్, పురుషోత్తం, ఎస్కె జిలానీ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# కంటి వైద్యం పట్ల నిర్లక్షం వద్దు

**స్రవంతి ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్**



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 1(వార్తాప్రభ)**గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య0 పట్ల నిరుపేదలు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం హనుమాన్ జంక్షన్‌నూజివీడు రోడ్ లోని శ్రీ వాసవీ నిలయంలో లక్ష్మీ సాయి ఆప్టికల్స్ %ం% ఐ క్లినిక్ ను వీరమాచినేని సత్యప్రసాద్ రిబ్బన్ కట్ చేసి పున: ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి ఒక సారైనా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. గత 5 సంవత్సరాలుగా డాక్టర్ కందుల శేషు హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో సేవలందిస్తున్నారని అన్నారు.ముందుగా డాక్టర్ శేషు కందుల ముఖ్య అతిథిగా హాజరైన సత్య ప్రసాద్ ను ఆహ్వానించారు. అనంతరం ఆహూతులకు కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ళ రాజశేఖర్,డాక్టర్ ప్రవీణ్, సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు,గొట్టాపు వాసుదేవరావు, అన్నపూర్ణ. తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నాయకులు

**సాదరంగా ఆహ్వానించిన మంత్రి సుభాష్**



**కె గంగవరం, డిసెంబర్ 01 :(వార్తా ప్రభ ప్రతినిధి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపిలో చేరిన వారందరికీ మంత్రి సుభాష్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశంలో చేరిన వారిలో సత్యవాడ గ్రామ విద్యా కమిటీ మాజీ చైర్మన్ నాగబత్తుల సత్యనారాయణ (కొండ), గొట్టు రవికిరణ్, బెల్లపు అప్పారావుతో పాటు మరో 10 కుటుంబాలు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, అభివృద్ధి సంక్షేమంతో పాటు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరి పాలనా దక్షిత, నియోజవర్గంలో చేసిన అభివృద్ధి, వ్యక్తిగతంగా పేదలను ఆదుకుంటున్న తీరు చూసి తెలుగుదేశం పార్టీలో చేరినట్టు తెలిపారు. ఇకనుంచి క్రమశిక్షణతో టిడిపి పార్టీ అభివృద్ధి సంక్షేమం కోసం పని చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన 17 మాసాల్లో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో చేపడుతున్నామన్నారు. అనతి కాలంలోనే రామచంద్రపురం నియోజవర్గాన్ని రూ.140 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. త్వరలో మరిన్ని నిధులు రానున్నాయని, సువర్ణ రామచంద్రపురం నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని వెల్లడించారు. మొదట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి సుభాష్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, ఉప సర్పంచ్ సలాది శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షులు బెల్లం నాని, తోట వెంకన్న, సలాది సుబ్బారాయుడు, బండారు చినబాబు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో , విద్యార్థినుల వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన సదస్సు.



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇస్లాంపేట, మౌలానా ఆజాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ హైస్కూల్ విద్యార్థినులకు "సుజనా ఫౌండేషన్ "ఆధ్వర్యంలో సోమవారం వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, అమ్మ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ దుర్గా శ్రీలక్ష్మి,పాఠశాల ప్రిన్సిపల్ కే కల్యాణి "సుజనా ఫౌండేషన్" సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అమ్మ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ దుర్గా శ్రీలక్ష్మి మాట్లాడుతూ యుక్త వయసులోని విద్యార్థినులకు ఋతు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారువిద్యార్థినుల వ్యక్తిగత ఆరోగ్యకరమైన పద్ధతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.. రుతుక్రమం సమయంలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత మరియు శారీరక మానసిక శ్రేయస్సును నిర్ధారించడానికి దానిని సమర్థవంతంగా నిర్వహించే మార్గాలు వంటి క్లిష్టమైన అంశాలను విద్యార్థినిలతో చర్చించారు. అమ్మాయిలు వయసులోకి వచ్చాక మొదలయ్యే రుతుస్రావం మరియు ఈ సమయంలో ఖచ్చితమైన జాగ్రత్తలు, పరిశుభ్రతపై పాటించాల్సిన అంశాలు, వారు తీసుకోవలసిన ఆహార పదార్థాలు,తదితర విషయాలను తెలిపారు. అనంతరం సానిటరీ నాప్కిన్ లను పంపిణీ చేసి వాటి వాడకం శరీర పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు చురుగ్గా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సుజనా ఫౌండేషన్ ఆపరేషన్స్ హెడ్ వీరమాచనేని కిరణ్, హరీష్, వెస్ట్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ పైలా సురేష్ , రిటైర్డ్ ఎస్ఈ అర్నిపల్లి ఉదయ్ కుమార్, బొమ్మకంటి వెంకట రమణ, సుజనా మిత్రా కోఆర్డినేటర్ పూర్ణిమ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# అనారోగ్య బాధితులకు మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓసీ లను అందజేసిన బీజేపీ నేత

**కునుకు రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలు..**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన( లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ ఓసీ లను బీజేపీ సీనియర్ నాయకుడు కునుకు రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ , కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు . 43 వ డివిజన్, వాగు సెంటర్, కు చెందిన జీ వెంకటేష్ (21) అపెండిసైటిస్ తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు, తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో 43 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు బొల్లేపల్లి కోటేశ్వరరావు వైద్యం సాయం కోసం ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేయగా మంజూరైన రూ 1 లక్ష 75 వేల ఎల్ ఓసీ ను అందజేశారు..అదేవిధంగా 34 వ డివిజన్ కు చెందిన కే మహిత శ్రీ హృద్రోగంతో బాధపడుతుంది. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి వైద్యం సాయం కోసం దరఖాస్తు చేయగా మంజూరైన రూ 3 లక్షల 90 వేల ఎల్ ఓ సీ ను అందజేశారు..త్వరితగతిన స్పందించి (లేటర్ ఆఫ్ క్రెడిట్ )ఎల్ ఓ సీ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కి బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నేతలు షేక్ కరిముల్లా , బొబ్బిలి లీలా కుమార్, అహ్మద్ అలీ ,సుజనా మిత్రా కోఆర్డినేటర్ ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు..

# ఎమ్మెల్యేకు నూతన డిప్యూటీ ఎంపీడీఓల సత్కారం.



**అవనిగడ్డ: డిసెంబర్ 1(వార్తాప్రభ ప్రతినిధి)** నూతన డిప్యూటీ ఎంపీడీఓలు గా నియమితులైన కే.పద్మావతి, ఎం . బాలాజీ లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా అయనను కలిసి సత్కరించారు. చల్లపల్లి, అవనిగడ్డ డిప్యూటీ ఎంపీడీఓలుగా పదోన్నతి పొంది నియమితులైన డీపీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్లు ఎం.బాలాజీ, కే.పద్మావతి ఎమ్మెల్యేను కలిసి సత్కరించారు.



ఈరోజు రాష్ట్ర రాజధాని అమరావతి, తాడేపల్లి లో ఏపీ యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ (వై. ఈ.ఎస్.) నూతన కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా హాజరై రాష్ట్ర అధ్యక్షులు దామేన బోయిన వెంకటేశ్వర్లు మరియు కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ **వార్తా ప్రభ, తాడేపల్లి**

# ఘనంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు వేడుకలు

- వార్డు వార్డున సంబరంలా పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన కూటమి నాయకులు..
- గుడివాడ చరిత్రలో రికార్డు స్థాయిలో జరిగిన ఎమ్మెల్యే రాము పుట్టినరోజు వేడుకలు.. సేవా కార్యక్రమాలు..











**గుడివాడ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** అభిమానులు, పార్టీ శ్రేణుల ఆనందోత్సాహాల మధ్య గుడివాడ పట్టణ వ్యాప్తంగా ఎమ్మెల్యే వెగండ్ల రాము పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వార్డుల వారీగా పార్టీ నేతలు అభిమానులు ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే రాము ఉత్సాహంగా పాల్గొన్నారు. నాయకులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్ లను కట్ చేసిన ఎమ్మెల్యే.. పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరాలు, పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**నాగవరప్పాడు సెంటర్లో..** 1, 36, 3, 4 వార్డుల కూటమి పార్టీల నేతలు ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నెరుసు కాశీ సమకూర్చిన మూడు తోపుడు బళ్ళు, తెలుగు యువత నాయకులు సూరపనేని వంశీ సమకూర్చిన రెండు బళ్లను ఎమ్మెల్యే రాము చిరు వ్యాపారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసు శ్యామ్ కుమార్, వసంతవాడ దుర్గారావు, కొలుసు రాజా, గొర్ల శ్రీలక్ష్మి, లోయ శివాజీ, మెరుగుమాల బ్రహ్మయ్య, లోయ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**నీలామహల్ రోడ్డు లోని శ్రీ విజయ దుర్గ దేవస్థానం వద్ద..** 30, 32, 33, 34, 35 వార్డుల కూటమి నాయకత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము.. నాయకులతో కేక్ కట్ చేసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, టిడిపి నాయకులు రామినేని వేణుబాబు, హరిబాబు, కోడూరు ప్రభు, మూడేడ్ల శ్రీధర్, సనక సుబ్బారావు, దేవాది నాగేశ్వరరావు, రెడ్డి షణ్ముఖ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**15 వార్డు -గుడ్ మెన్ పేటలో స్థానిక టిడిపి నాయకత్వం ఆధ్వర్యంలో..** ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రాము పరిశీలించారు. అనంతరం స్థానిక నాయకత్వంతో కలిసి ఆయన పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గూడూరు సురేంద్ర, వేసపోగు ఇమ్మానుయేలు, వేశపోగు సాగర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**తెలుగు యువత నాయకులు పంచకర్ల మహేష్ ఆధ్వర్యంలో..** గుడివాడ ఆఫీసర్ క్లబ్ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య నిపుణులు అందిస్తున్న వేదు చికిత్సలను ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు పరిశీలించారు.

**22, 26 వార్డుల కూటమి నాయకులు కార్మిక నగర వద్ద..** ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఓటమి నాయకులు పైడిముక్కల వంశీ, నాగూర్ భాష, రాజేష్, సాయి, కాసిమ్మ, ఎర్రమ్మ, అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో..** జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము.. స్టేడియం కమిటీ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో సమకూర్చిన నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ వైస్ ప్రెసిడెంట్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, స్టేడియం కమిటీ పెద్దలు మాగంటి వీరభద్రరావు, స్టేడియం కోచ్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్ ఆధ్వర్యంలో..** కవిరాజ కళామందిర్ వద్ద నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము పుట్టినరోజు కట్ చేసి నాయకులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు యర్రపోతు అర్జున్, ఆంజనేయులు, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జనసేన నేత సందుపవన్ ఆధ్వర్యంలో..** ఆయన కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము పాల్గొని మీడియా మిత్రులకు అందిస్తున్న హెల్త్ కార్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరుగుతున్న అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

**గుడివాడ 16, 17, 18 వార్డుల కూటమి నాయకత్వం ఆధ్వర్యంలో..** సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం వద్ద పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మరిదు రోహిణి, మరీదు కరుణ, అల్లాడ శ్రీనివాస్, మానం రమేష్, దేవరపల్లి కోటి, యార్లగడ్డ సుధారాణి, ఆయా వార్డుల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ ఆధ్వర్యంలో..** బంటుమిల్లి రోడ్డులో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**పదో వార్డు జనసేన మరియు టిడిపి పార్టీల ఆధ్వర్యంలో..** ఎమ్మెల్యే రాము పుట్టినరోజులు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ లను ఎమ్మెల్యే రాము కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ జానీ, సయ్యద్ జబీన్, కరీముల్లా, మహమ్మద్ రఫీ, షేక్ ఇబ్రహీం, అబ్దుల్ మున్వర్, షేక్ మౌలాలి, షేక్ రఫీ, మీరా షరీఫ్, సయ్యద్ గఫార్, పట్టపు చిన్న, జనసేన నాయకులు సుంకర వెంకట్, పడాల పూర్ణ, తోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**పుల్లలపాడు వంతెన వద్ద..** జరిగిన వేడుకల్లో జనసేన నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ఎమ్మెల్యే రాము కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేమూరి త్రినాథ్, కోసూరి ఆంజనేయులు, సతీష్, సురేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు. పట్టణవ్యాప్తంగా జరిగిన వేడుకల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రాగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, శ్రీకాంత్, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జీ సత్యనారాయణ, లింగం ప్రసాద్, పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్రావు, కంచర్ల సుధాకర్, పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## లీ ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమైన్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- ఆరోగ్యవంతమైన జీవితం వైపు ప్రతిఒక్కరు పయనించాలి.
- పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి.
- లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి




**గాజువాక/విశాఖపట్నం,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** విద్యార్థులు రోజు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం శ్రద్ద వహించాలని, శరీరం దృఢంగా,ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారపు అలవాట్లేనని లీ ఫార్మా లిమిటెడ్ ఆళ్ళలీలారాణి అన్నారు. లీ ఫార్మా లిమిటెడ్ , మరియు లీ హెల్త్ డొమైన్ సంస్థల అద్వర్యంలో అవంతి ఫార్మాస్యూటికల్ కాలేజీ సహకారంతో కాలేజీ ప్రాంగణంలో అనీమియా ముక్త్ భారత్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ప్రధానంగా విద్యార్థులకు ఎత్తు , బరువు , హిమోగ్లోబిన్, శరీర కూర్పు, హ్యాండ్ గ్రిప్ స్ట్రెంత్ పరీక్షలు చేశారు, పోషకాహార నిపుణుల ఆహారపు అలవాట్ల పై సలహాలు అందించారు. విద్యార్థులు నిత్యం తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా మొత్తం 200 మంది విద్యార్థులకుపైగా లబ్ధి పొందారని నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా లీ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ నేటి సమాజంలో ఆహారమే పెద్ద సమస్యగా మారిందని,పోషకాలతో కూడిన పదార్థాలు తీసుకోకపోవడం ద్వారా అనేక మంది అనారోగ్యానికి గురౌతున్నారని,ముఖ్యంగా రోజు తినే ఆహారంలో పోషకాలు ఉండే విదంగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీ ఫార్మా ప్రతినిధులు , లెర్నింగ్ అండ్ డెవలప్మెంట్ హెడ్ జయలక్ష్మి, కోఆర్డినేటర్ సరోజిని , పోషకాహార నిపుణులు మాధురి, జివిఎమ్ భాగ్యలత, లీ ఫార్మా బృందం, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణ నాగశ్రీ మరియు కాలేజీ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సైతం ప్రజల మధ్యనే.. పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** ప్రజల మధ్య ఉంటూ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మనం వారిని ఆదుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. స్థానిక పదో వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము సోమవారం ఉదయం పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన పెన్షన్లతో పాటుగా పలువురు లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే రాము ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో నేడు 43 కొత్త పెన్షన్లు మంజూరైనట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ప్రణాళిక ప్రకారం కొత్త పెన్షన్ల మంజూరును నిరంతర ప్రక్రియగా చేయడమే కాకుండా, వితంతు పెన్షన్ల ప్రక్రియను సులభతరం చేశారన్నారు. కార్యాలయాల్లో కూర్చొని చట్టాలు చేయడం కాదు.. ప్రజల మధ్య ఉంటూ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మనం వారిని ఆదుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా గుడివాడ నియోజకవర్గంలో పర్యటిస్తున్నానని పేర్కొన్నారు. మాకు ప్రజలేముందని, పుట్టినరోజు వేడుకలను కూడా వారిని కలుసుకునే అవకాశంగా భావిస్తానని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే రాము సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ ఎస్. మనోహర్, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జీ సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, టిడిపి నాయకులు షేక్ మౌలాలి, సయ్యద్ జబీన్, మహమ్మద్ రఫీ, సయ్యద్ మున్వర్, గడ్డం ప్రకాష్ దాస్, జనసేన నాయకులు ఆంజనేయులు, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అర్చనకు రాష్ట్ర స్థాయి అవార్డు ప్రదానం




**కాకినాడ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాకినాడ జిల్లా గొల్లల మామిడాడ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకోటి అర్చన ప్రియదర్శిని అందించిన ఉత్తమ సేవకు అవార్డు లభించింది. కాకినాడ జీజీహెచ్ లో ఫ్యామిలీ ప్లానింగ్ విభాగం మెడికల్ ఆఫీసరుగా పనిచేసిన డాక్టర్ అర్చన 2017 సెప్టెంబర్ నుంచి 2025 జూన్ మధ్య మొత్తం 75 మంది హెచ్ఐవీ బాధిత మహిళలకు కుటుంబ సంక్షేమ శస్త్రచికిత్సలు నిర్వహించి వారి ప్రణాళికాబద్ధ జీవితానికి దోహదపడ్డారు. ఈ వ్యవధిలో ఆమె మొత్తం 3,919 కుటుంబ సంక్షేమ శస్త్రచికిత్సలు చేశారు. ఆమె అరుదైన ఘనతకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోని ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ(ఏపీ సాక్స్) ఈ అవార్డును రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ అత్తలూరి విష్ణువర్ధన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి తదితరులు అభినందనలు తెలిపారు.

## శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నదానం !



**గుడివాడ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు సందర్భంగా సోమవారం స్థానిక చౌదరి పేటలోని శిరీష రిహాబిలిటేషన్ మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం సెంటర్లోని ప్రత్యేక అవసరతలు కలిగిన చిన్నారులకు శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గొరిపర్తి సుబ్బారావు, రామనపూడి పిఎసిఎస్ చైర్మన్ సూరపనేని రామకృష్ణ, తట్టివర్రు టిడిపి నాయకులు కైలే కాళిదాసుల వితరణతో అన్నదానం నిర్వహించారు. తొలుత అతిథిగా పాల్గొన్న టిడిపి రూరల్ అధ్యక్షుడు వాసే మురళి పుట్టినరోజు కేక్ కట్ చేసి చిన్నారులకు అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామనపూడి టిడిపి అధ్యక్షుడు కూరాకుల నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు రేమల్లి రజినీకాంత్, తెలుగుదేశం పార్టీ రూరల్ మండలం యువత అధ్యక్షుడు కర్రి గిరి, టిడిపి నాయకులు పట్టే అంజిబాబు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రషీద్ బేగ్, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో 'బంగారు పతకం'తో సత్తాచాటిన మాంటిస్సోరి విద్యార్థులు..



**గుడివాడ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** ది 28 -11 -2025 నుండి 29 -11 -25 వరకు రెండు రోజుల పాటు చిత్తూరు జిల్లా యాదమరి మండలంలోని పీ.ఈ.ఎస్ పాఠశాలలో నిర్వహించిన బాస్కెట్‌బాల్ పోటీలలో బాలుర విభాగంలో గుడివాడ మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం హై స్కూల్ విద్యార్థులు బంగారు పతకం కైవసం చేసుకున్నారు. ఈ పోటీలలో రాష్ట్రం నలుమూలల నుండి మొత్తం 41 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా అందులో గుడివాడ మాంటిస్సోరి (ఇం. మీ.) హై స్కూల్ విద్యార్థులు ఎం. జ్యోతి గణేష్, ఎన్. బెనర్జీ, ఏ.శివ, జి.రాకేష్ వీర మాధవ్ మరియు ఎస్.కె. భారిభాషాలు తమ విశేష ప్రతిభ కనబరచి జట్టు విజయంతో వరుసగా 3వ సారి హాట్రిక్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల మాంటిస్సోరి మహిళాసంఘ కార్యవర్గ సభ్యులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయిని గుళ్ళపల్లి పద్మావతి, డి. రాజ్యలక్ష్మి లు జట్టు విజయానికి కారణమైన పాఠశాల వ్యాయామోపాధ్యాయులు గోవాడ శ్రీనివాసరావు, మడక సత్య అన్వేష్‌లతో పాటు విజేత విద్యార్థులందరినీ విశేషించి అభినందించారు.

## అయ్యప్ప స్వామి మాలాధారణ స్వాములకు అన్నదానం




**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోని శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్య భామా సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం లో ప్రతి రోజు అయ్యప్ప స్వామీ కమిటీ ఆధ్వర్యంలో జరుగు అన్నదానం కు పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన గజ్జి నాగరాజు దంపతుల సౌజన్య ము తో సోమవారం అన్నదానం నిర్వహించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి అశీసులు ఏళ్ల వెల్లాలా ఉంటాయని మాలాధారణ స్వాములు ఆశీర్వాదించారు...ఈ కార్యక్రమం లో ఆలయ వంశపారం పర ధర్మ కర్త కొమరగిరి రఘు రామారావు. కాకాని శ్రీనివాసరరావు,కట్ట సత్యం,నలమోలువర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

## నూజివీడులో అరుదైన ఘటన.. పన్నుతో జన్మించిన పసికందు



**నూజివీడు,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** నూజివీడులో దు-ర్గ అనే పసిబిడ్డకు పుట్టుకతోనే పన్ను రావడంతో దంత వైద్య నిపుణులు డాక్టర్ దేవిశెట్టి దినేశ్ బాబు ఆదివారం చాకచక్యంగా ఆ పన్నును తొలగించారు. డాక్టర్ మాట్లాడుతూ.. ఆరు నెలలకు రావలసిన పాల పళ్లు జన్యుపరమైన వ్యత్యాసాల వలన అరుదుగా పుట్టుకతోనే రావడం జరుగుతుందన్నారు. పన్ను కోరగా ఉండడంతో ఇబ్బంది ఎదురు కావడంతోనే పాప పుట్టిన ఆరవ రోజున పన్ను తొలగించి వైద్యం చేశానన్నారు.

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ చేయూత..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామానికి చెందిన జోరిగ. నరసింహారావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. అనిగండ్లపాడు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ లో తనదైన శైలిలో పాత్రను పోషించిన నరసింహారావు కు యూనియన్ నాయకులు నివాళులు అర్పించి 5000/- రూపాయల సాయాన్ని కుటుంబ సభ్యులకు అందచేశారు.





హైదరాబాద్ ప్రముఖ బి.సి.నాయకులు మరియు తమ పాత స్నేహితులు చిన్న శ్రీ శైలం యాదవ్,వారి సోదరుడు రమేశ్ యాదవ్ మరియు జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో అద్భుతమైన మెజార్టీతో ఎమ్మెల్యేగా ఎన్నికైన వారి కుమారుడు నవీన్ యాదవ్ లను అభినందిస్తున్న సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు వీర్ల ప్రకాష్ రావు, పటాన్ చెరువు మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు మరియు మాజీ కార్పొరేటర్ ఎం. సపనాదేవ్, మాజీ సర్పంచ్ రాములు యాదవ్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ అమరేందర్ లు.

–పటాన్ చెరువు,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :

# నేడు మైలవరంలో ప్రజా దర్బార్.. రెవెన్యూ సమస్యలపైనే ఫోకస్

● జిల్లా కలెక్టర్ హాజరవుతారు -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**జి.కొండూరు(వెలగలేరు),డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలోని ఎస్ వి కళ్యాణమండపంలో ఈ నెల 2వ తేదీ మంగళవారం నియోజకవర్గ స్థాయి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సోమవారం తెలిపారు. జి.కొండూరు మండలం లోని వెలగలేరు గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ, జాయిన్ కలెక్టర్ ఇలక్కియా తో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివో లు హాజరుకానున్నట్లు తెలియజేశారు. పట్టాదారు పాసుపుస్తకాలు, భూ సర్వే అంశాలు, ఇతరాత్ర సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవిన్యూ కు సంబంధించిన సమస్యలు చాలా పెండింగ్లో ఉన్నాయని ప్రజలను పదేపదే తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని, ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా జిల్లా కలెక్టర్ ని, జిల్లాలోని ఉన్నతాధికారులను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సమస్యలపై సమర్పించే అర్జీతోపాటు ఫోన్ నెంబర్ రాసి, ఆధార్ కార్డు న కళ్ళు జత పరచాలని సూచించారు.

# హనుమాన్ జంక్షన్ లో ఘనంగా జరిగిన కాపు సామాజిక వన సమారాధన





**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** వంగవీటి రంగా ఆశయాలను ఆచరణలో పెట్టడానికి నేటి యువత ముందుకు రావాలని విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు బొండా ఉమా యువతరానికి పిలుపునిచ్చారు. ఆదివారం హనుమాన్ జంక్షన్ లోని దుట్టా కృష్ణ మూర్తి బృందావన్ గార్డెన్స్ లో కాపు వనసమారాదన వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు అధ్యక్షత వహించి కాపుల్లో చైతన్యం నింపారు. ఈ కార్యక్రమానికి హాజరైన బొండా ఉమా మాట్లాడు తూ విజయవాడ నగరంలో గడచిన 75 సంవత్సరాలలో ముగ్గురు కాపు సామాజిక వర్గం వారు మాత్రమే శాసన సభ్యులు గా ఎన్నికయ్యారని దానిలో నేను ఒకడినని అన్నారు. డాక్టర్ దుట్టా రామచంద్రరావు మాట్లాడుతూ చవుకుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని విద్యాభివృద్ధి కోసం లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. జిల్లా జన సేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో 24 శాతం ఉన్న కాపులు ఆర్థికంగా రాజకీయంగా వెనుక బడి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా వివిధ రంగాల్లో సేవలందించిన సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు, యోగా గురువు నరహరశెట్టి రామకృష్ణ, విశ్రాంత ఉద్యోగులు చోదే లక్ష్మణరావు, జన్యావుల వీర వెంకట సత్యన్నారాయణ, తెలప్రోలు రంగమ్మ తల్లి ఆలయం వంశస్తులు , మాజీ ఎం పి టి సి, సభ్యులు జక్కా చంద్ర శేఖరరావు లను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. వేలాదిమంది కాపు సామాజిక వర్గం వారు హాజరైన ఈ కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీల్లో పాల్గొని విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ముందుగా డాక్టర్ దుట్టా రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఇంకా మాజీ మంత్రి అంబటి రాంబాబు, బి జె పి జాతీయ కార్యవర్గ సభ్యులు,ఎమ్మెల్సీ సోము వీర్రాజు,జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు ,శివాసూపర్ స్పెషాలిటీ హాస్పటల్ చైర్మన్ దుట్టా శివశంకర్, సినీనటులు శ్రీ తేజ, మెడివ్యాలీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఎం డి చక్రవర్తి పంచకర్ల, ఏ పి అర్ డి సి డైరెక్టర్ గరికపాటి శివ శంకర్ ,బిల్డర్ కేతినీడి తేజోమూర్తి,ఎస్ ఎస్ పాలెం సర్పంచ్ అడపా అంజిబాబు, అడపా వంశీ,బాపులపాడు ఉప సర్పంచ్ దుట్టా శ్రీమన్నారాయణ,భారతీ విద్యా భవన్ కరస్పాండెంట్ కేతినీడి జైనేంద్ర, వై యస్ ఆర్ సి పి మండలపార్టీ అధ్యక్షుడు నక్కా గాంధీ,కృష్ణాథియేటర్ యజమానులు చింతా లక్ష్మీ రాఘవన్,చింతా ఉమా, జనసేన నాయకులు గరికపాటి నాగేశ్వరరావు ( చంటి ) మత్తి సాంబశివరావు, నూకల బాలాజీ. తోట మురళీధర్ , ఆలపాటి సారధి,గరికపాటి నాగ సురేష్ , అల్లంశెట్టి శ్రీనివాసరావు, గోవాడ రవి కుమార్,సుంకర అర్జున్ తదితరులు పాల్గొన్నారు' ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మారుబోయిన కోటేశ్వరరావు కాపు విద్యా నిధికి లక్ష రూపాయలు అందించారు.

# మదర్ దేరిస్సా ట్రస్ట్ ద్వారా మహిళా సాధికారతకు కృషి

-ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ




**మైలవరం,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** మదర్ దేరిస్సా ట్రస్ట్ ద్వారా మహిళా సాధికారతకు కృషి చేస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధా అన్నారు. మదర్ థెరీసా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న కుట్టు శిక్షణ తరగతులు సోమవారం ముగిసాయి. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కోయ సుధా మాట్లాడుతూ రెండు నెలలు నుంచి టైలరింగ్ విభాగంలో మహిళలు శిక్షణ పొందారని,వారికి ధృవీకరణ పత్రాలు అందించి, వారి ఆర్థిక స్వాలంబనకు డ్వాక్రా, మధ్య,చిన్నతరహా పరిశ్రమలకు అందించే బ్యాంకు రుణాలు తీసుకొని యూనిట్ స్థాపించుకోవాలని కోరారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణకు సహకారం అందించిన దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగమణి,కవిత,షబానా పాల్గొన్నారు.

# వెంకయ్య నాయుడు చేతుల మీదగా అవార్డు అందుకున్న హన్ను



**పెడన,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** విజయ డైరీ 25వ వార్షికోత్సవ మహాసభలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతులు మీదగా పెడన పాల ఉత్పత్తిదా రుల సహకార సంఘం అధ్యక్షులు మున్సిపల్ మాజీ ఇంచార్జ్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూమ్ (హన్ను)అవార్డు అందుకున్నారు. హనుమాన్ జంక్షన్ లో జరిగిన ఈ కార్యక్ర మం లో కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు కృష్ణా మిల్క్ యూనియన్ జిల్లా డైరెక్టర్ అర్జా నగేష్ గుడ్లవల్లేరు మేనేజర్ దామోదర్ కృష్ణ గోపీనాథ్ సూపర్వైజర్ బసవరాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్ బి ఆర్ సి ఇ విద్యార్థుల సేవా కార్యక్రమాలు




**మైలవరం,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల దత్తత గ్రామమైన మొరుమిల్లిలో కాలేజీ యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వారం రోజుల స్పెషల్ క్యాంపు ను ప్రారంభించారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కళాశాల యన్.యస్.యస్. యూనిట్ మెగా ర్యాలీని నిర్వహించి చెట్లు నుంచి మానవులకు కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఆర్ అండ్ డి.డా.ఎస్ .పిచ్చిరెడ్డి, మొరుసుమల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్వరప్రసాద్ , యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరిప్రసాద్ ఆధ్వర్యంలో స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. కళాశాల డీన్ ఆర్ అండ్ డి.డా.ఎస్ .పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ప్లాస్టిక్ కారణంగా మానవ మనుగడ ప్రశ్నర్థకం మారిందని,పర్యావరణాన్ని దెబ్బతీస్తోందని వెల్లడించారు. ప్లాస్టిక్ నివారించేం దుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, ప్లాస్టిక్ రహిత గ్రామంనకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అలాగే ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్నీ ఆపివేయాలన్నారు. కళాశాల యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరిప్రసాద్ మాట్లాడుతూ మొక్కల నుంచి మానవుని ఆక్సిజన్,ఔషదాల తయారీ గురించి వివరించారు. యన్.యస్.యస్.వాలంటీర్లు గ్రామంలోని పురవీధుల్లో ప్లాస్టిక్ ను తరిమికొట్టాలని అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం యన్.యస్.యస్. వాలంటీర్లు జాతీయ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు వచ్చే అపోహలను సందేహాలపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యన్.యస్.యస్. ఎస్.ఉమామహేశ్వర రెడ్డి,చల్లా సుబ్బారావు, మోతా వెంకట సుబ్బయ్య, వివిధ విభాగాల యన్.యస్.యస్. ఇన్ ఛార్జ్ లు,యన్.యస్.యస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకుంటే బంగారు భవిష్యత్ ఉంటుంది -స్వామిజీ శితికంతానంద మహారాజ్

● ఆక్స్ ఫర్డ్ హైస్కూల్లో ఘనంగా గీతాజయంతి వేడుకలు



**జి.కొండూరు,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** విద్యార్థి దశ నుంచే క్రమ శిక్షణ అలవంర్చుకుంటే బంగారు భవిష్యత్ ఉంటుందని స్వామిజీ శితికంతానంద మహారాజ్ (రామకృష్ణ మిషన్) అన్నారు. స్థానిక ఆక్స్ ఫర్డ్ హైస్కూల్లో గీతాజయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా స్వామిజీ శితికంతానంద మహారాజ్, ఎస్ వి వి ఎన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ దుర్గాప్రసాద్ విచ్చేశారు. పాఠశాలలో ఉదయం అసెంబ్లీ జరిగిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్వామీజీ, చైర్మన్ దుర్గాప్రసాద్,పాఠశాల స్థాపకులు కొల్లి నాగేశ్వరావు లు విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు. నిత్య జీవితంలో భగవద్గీత ఎంతో ఉపయోగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ సెంట్రల్ ఆఫీస్,పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టి.జె.పి.యస్.కళాశాలలో భగవద్గీతా జయంతి ఉత్సవం





**గుంటూరు,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక టి.జె.పి.యస్. కళాశాలలో ఈరోజు భగవద్గీత జయంతి సందర్భంగా గీతాజయంతి ఉత్సవం కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యాతిథిగా విచ్చేసిన కళాశాల కార్యదర్శి కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ చరిత్రలో మనం ఎన్నో పుట్టినరోజులు జరుపుకుంటాం. ప్రపంచ చరిత్రలోనే భగవద్గీతా పుట్టినరోజును జరుపుకుంటున్నాము. దీన్ని బట్టి ఈ గంథం యొక్క గొప్పతనం తెలుస్తుందన్నారు. భగవద్గీతా ఆవిర్భవించిన రోజు మార-శీర్ష శుద్ధ ఏకాదశి అని, దానినే గీతాజయంతిగా జరుపుకుంటామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్. కామేశ్వర శాస్త్రి మాట్లాడుతూ జీవితంలోని అన్ని సమస్యలకు పరిష్కారం చూపగల ఏకైక గ్రంథం భగవద్గీతా అని అన్నారు. గీత నేర్చుకో నీ తలరాత మార్చుకో. ఆటంబాంబు పితామహుడైన రాబర్ట్ ఒపెన్ హైమర్ సంస్కృతం నేర్చుకుని, సంస్కృతం లో ఉన్న భగవద్గీతను చదివి అణు బాంబును తయారుచేశాడని అన్నారు. ముఖ్యవక్తగా విచ్చేసిన శ్రీ ప్రజమహిమాదాస్ ప్రభూజీ గారు మాట్లాడుతూ నేను నాది నన్ను అనే ఈ మూడే అహంకారానికి కారణమన్నారు. భగవద్గీత ముఖ్యంగా ఆత్మ, కాలం, కర్మ, ప్రకృతి, సర్వేశ్వరుడు అను ఈ ఐదిటి గురించి కూలంకషంగా తెలియజేసిందన్నారు. క్షత్రియుడైన అర్జునుడు తన కర్తవ్యాన్ని వదిలి విషాదాన్ని పొంది, నీ దాసుడిని నేను. నన్ను రక్షించు, నాకు మార్గోపదేశం చేయమన్నప్పుడు అర్జునుడికి శ్రీ కృష్ణుడు చేసిన ఉపదేశమే ఈ భగవద్గీతగా వచ్చిందన్నారు. సంస్కృత విభాగాధిపతి డా.పి.దేవేంద్రగుప్త మనిషిని మనీషిగా (బుద్ధిమంతునిగా) తీర్చిదిద్దేది భగవద్గీతని అన్నారు. ఈ సందర్భంగా సంస్కృత అధ్యాపకులు డా. ఏ. అంజనీకుమార్ స్వాగతభాషణంతో మొదలై శ్రీమతి ఆర్.జయశైలజ గారి వందనసమర్పణతో ముగిసింది. కళాశాల అధ్యాపకులు శ్రీమతి పి. నాగమణి, శ్రీమతి పి. చంద్రిక, శ్రీమతి సాయికళ, అప్పారావు గారు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు డి. సుబ్బాయమ్మ, వై.వంశీకృష్ణ, టి. మానస భగవద్గీత శ్లోకాలను చదివారు.

# రూ.15 లక్షల జాయింట్ లయబులిటీ రుణాలు పంపిణీ



**చల్లపల్లి: అవనిగడ్డ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** కౌలు కార్డులు లేని కౌలు రైతులకు అండగా నిలిచినట్లు మంగళాపురం పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి వెంకటేశ్వరరావు తెలిపారు. సోవ-ంవారం చల్లపల్లి మండలం మంగళాపురం పీఏసీఎస్ కార్యాలయంలో కౌలు కార్డులు లేని 30మంది కౌలు రైతులను జాయింట్ లయబులిటీ గ్రూపులుగా ఏర్పాటు చేసి, ఒక్కో కౌలు రైతుకు రూ.50వేలు చొప్పున రూ.15లక్షలు రుణాలను అందచేశారు. కార్యక్రమంలో ఏఓ కే.మురళీకృష్ణ, సీఈఓ చంద్ర రవి, సొసైటీ పర్సన్లు గొరిపర్తి వెంకటేశ్వరరావు, నిడమానూరు జగన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవనాధారం కోల్పోయిన మహిళకు మూడు నెలలలోనే కొత్త పెన్షన్



**నందిగామ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక ఏడవ వార్డు కొత్త బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. భర్త మరణానంతరం జీవనాధారం కోల్పోయిన మహిళకు కేవలం మూడు నెలలలోపే ప్రభుత్వం నుండి కొత్త పెన్షన్ మంజూరు చేసి, స్వయంగా కూటమి నేతలతో కలిసి లబ్ధిదారులకు స్వయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ “ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం వారి పక్కనే నిలబడుతుంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, విధవలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంక్షేమ పథకాలు అందేలా ప్రతి నాయకుడు, అధికారి బాధ్యతగా పనిచేయాలి” అని సూచించారు. భర్త మరణించిన వెంటనే సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అర్హత ఉన్న వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల పట్ల తన నిబద్ధతను చాటిందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు,వార్డు సభ్యులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెన్షన్ అందుకున్న మహిళ కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ సాయం తన కుటుంబానికి ఎంతో ఊరటను ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకాలు వాస్తవంగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని మరోసారి నిరూపించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# రైతు సమస్యలను తెలుసుకుని క్రోడీకరించాలి: కలెక్టరు ఆర్.మహేష్



**అమలాపురం,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** ఈనెల మూడో తేదీ బుధవారం రైతు సేవా కేంద్రం పరిధిలో వర్కు షాపులు పకడ్బందీగా నిర్వహించి రైతు సమస్యలను తెలు సుకుని క్రోడీకరించాలని జిల్లా కలెక్టరు ఆర్. మహేష్ కుమార్ వ్యవసాయ మత్స్య, ఉద్యాన వనశాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత నెల 24 నుండి ఆరు రోజులు పాటు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమాల ద్వారా జిల్లా వ్యాప్తంగా 22 మండలాలలో, 1,45, 345 రైతు కుటుంబాలను గుర్తించి ఫోటోలతో సహా డేటా బేస్ సర్వర్లో క్యాప్చర్ చేయడం జరిగిం దన్నారు. రైతు సేవా కేంద్రాల వారిగా వర్కు షాపులు నిర్వ హించి రైతు సమస్యలను గుర్తించి క్రోడీకరించి నివేదిక రూపొందించాలన్నారు. ప్రస్తుత రబీ సీజన్లో రెండవ దఫా వినియోగించే యూరియా వినియోగంలో 20 శాతం తగ్గించి దాని స్థానే నానో యూరియాను ప్రోత్సహించాలన్నారు. మత్స్యశాఖ కార్యకలాపా లపై సమీక్షిస్తూ గ్రామాల వారిగా లక్ష్యాలు నిర్దేశించి చెరువుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జా యింట్ కలెక్టర్ టి. నిశాంతి, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా ఉద్యానవన అధికారి బీవీ రమణ జిల్లా మత్స్యశాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం వద్ద అన్నసంతర్పణ



**అమలాపురం,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** అమలాపురం పట్టణం లో వేంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో షష్టి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఆలయ చైర్మన్ పేరూరు విజయలక్ష్మి మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నల్లా మున్సిపల్ చైర్మన్ రెడ్డి, అనంతలక్ష్మి సత్యవతి, నల్లా స్వామి, సుబ్బాలమ్మ గుడి దేవస్థానం మాజీ చైర్మన్ పుల్లయ్య నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయలక్ష్మి, నాగిరెడ్డి పూ-ర్ణమ్మ, మట్టపర్తి భారతి, ధర్మకర్త మండలి సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేశారు.

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహనే ప్రధాన ఆయుధం




**నందిగామ,డిసెంబర్ 1 (వార్తాప్రభ) :** పట్టణంలోని డివిఆర్ ఏరియా హాస్పిటల్లో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఆసుపత్రి ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగింది. ఇందులో వైద్య సిబ్బంది, నర్సులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంపొందించడం, అపోహలను తొలగించడం, సురక్షితమైన జీవనశైలి పాటించాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేసే నినాదాలు వినిపించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ, “ఎయిడ్స్ వ్యాధిపై భయం కంటే, అవగాహన ఎంతో ముఖ్యము. సరైన సమాచారంతోనే ఈ వ్యాధిని నియంత్రించవచ్చు. ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి” అని అన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి, ముఖ్యంగా వ్యాధుల నియంత్రణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, డాక్టర్లు, పరిపాలనా సిబ్బంది, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188